# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 31, ఆగస్టు 2024 | 16 పేజీలు




## సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు



**2,364 మందిని జనరల్ మజ్దూర్‌గా క్రమబద్ధీకరణకు ఆమోదం**

**త్వరలో ఉత్తర్వుల జారీ.. సిఅండ్ఎండి ఎన్.బలరాం వెల్లడి**

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణిలో పని చేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో 243 మంది మహిళా ఉద్యోగులున్నట్లు తెలిపారు. సింగరేణిలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూగర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితలగనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యూలరైజ్ చేస్తున్నట్లు తెలిపారు.

2లో...

## నేటితో ముగియునున్న 108 వారోత్సవాలు



- అత్యవసరానికి మేమున్నాం
- కొవిడ్‌లోనూ అత్యవసర సేవల్లో అగ్రగామిగా 108 సేవలు
- ఆసుపత్రి స్థాయికి సమానంగా 108 అంబులెన్స్‌లు
- అనేక మార్లు 108లోనే ప్రసవాలు
- 24/7 అత్యవసర సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్న 108
- అత్యవసర మెడికల్ సామాగ్రి, టెక్నాలజీతో మెరుగైన వైద్యం
- సుశిక్షితులైన పారా మెడికల్ సిబ్బందితో వైద్య సేవలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఆపదలో ఉన్నామంటే నేనున్నానంటూ ఆపద్బాంధవుడిలా అపర సంజీవనిలా కాపాడే 108 వాహనం గురించి తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు.ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ వంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా 108 సిబ్బంది విరామం ఎరుగక కుటుంబాన్ని వదిలి ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా 108 అంబులెన్స్ ద్వారా ప్రాణాలు తెగించి వైద్య సేవలు అందించిన ఘనత 108 అంబులెన్స్‌లకే దక్కుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. చిన్న పిల్లల నుండి ముసలి వాళ్ల వరకు తెలిసిన నంబర్ 108, ఆగస్టు 15, 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్స్‌ను ప్రారంభించారు కాబట్టి ఆగస్టు 15 నుండి 31 రకు 108 వారోత్సవాలను జరుపుకుంటారు.

2 లో..

## డిప్యూటీ సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు



2 లో..

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**హెలిప్యాడ్, శంకుస్థాపన, మీటింగ్ ప్రాంతాల పరిశీలన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: గోదావరిఖనిలో డిప్యూటీ సిఎం పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని రామగుండం, గోదావరిఖని, మంచిర్యాల జోన్ పరిధిలోని జైపూర్ ఎస్టిపిపి, చెన్నూరులలో కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్‌తో కలిసి పరిశీలించారు.

## పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

2లో...




**ప్రతి విద్యార్థిపై దృష్టి పెట్టాలి**

**ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త: ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కలెక్టర్ ఆడిటోరియంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సన్నద్ధత సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం ప్రధానోపాధ్యాయులు ముందు నుంచే ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సమయానికి ముందే సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేయించాలని సూచించారు.

## గైర్హాజరైన వైద్యులపై చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



ధర్మపురి,ప్రభాతవార్త : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి రాకుండా గైర్హాజరైన వైద్యులపై చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ హెచ్చరించారు.

16లో...




# సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు

మొదటి పేజి తరువాయి...

త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్ పర్సనల్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



**క్రమశిక్షణతో సింగరేణి పురోభివృద్ధికి పని చేయాలి**
**- సిఅండ్ఎండి ఎన్.బలరాం**

సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నట్లు, ఈ నేపథ్యంలో క్రమశిక్షణతో సింగరేణి పురోభివృద్ధికి పని చేయాలని సిఅండ్ఎండి సూచించారు. కంపెనీ వ్యాప్తంగా కార్పొరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూర్‌లో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం 1 ఏరియాలో 563 మంది, రామగుండం 2 ఏరియాలో 50 మంది, రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లిలో 9 మందిని రెగ్యూలర్ చేయబడోతున్నట్లు తెలిపారు.

# డిప్యూటీ సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు





మొదటి పేజి తరువాయి...

కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ గ్రౌండ్, రామగుండం, గోదావరిఖని, జైపూర్ ఎస్‌టిపిపి ప్లాంట్, చెన్నూరులలో పలు శంకుస్థాపన చేసేస్థలాలు, సభా వేదికను సంద్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి డిప్యూటీ సిఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తి స్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీసు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుంచి బహిరంగ సభకు వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యేటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, అడిషనల్ డిసిపి సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి రమేష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సురేంద్ర, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



# నేడు ఖనికి డిప్యూటీ సిఎం భట్టీ రాక

**గోదావరిఖని, ప్రభాతవార్త:** నేడు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క వస్తున్నారు. డిప్యూటీ సిఎంతోపాటు మంత్రులు దుదిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్ రావు ఈ ప్రాంతానికి విచ్చేయనున్నారు. టియుఎఫ్ఐడిసి నిధులు రూ.57.50కోట్లతో వివిధ వార్డులో మంచినీటి సరఫరా లైన్లు, మురుగు నీటి కాలువలు, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ మీడియన్, సిసి రోడ్లు, తదితర అభివృద్ధి పనులకు, అదేవిధంగా 33.50ఎల్ఎండి సామర్థ్యంతో 35 కిలోమీటర్ల మేర భూగర్భ, మురుగునీటి కాలువ, ఐఅండ్ డి స్ట్రక్చర్ నిర్మాణ పనులకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని శంకస్థాపన చేయనున్నారు.



# పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

మొదటి పేజి తరువాయి...

సమయానికి ముందే సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేయించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన, స్నేహపూర్వకమైన వాతావరణంలో విద్యను బోధించలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో డైనింగ్ టేబుల్‌లను ఉపయోగించడం లేదని, లైబ్రరీని స్టోర్ రూమ్‌గా మార్చరని తెలిపారు. వీటిని వెంటనే వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. జిల్లాలో 23,316 మంది విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్ల చేస్తున్నామని అన్నారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ఎల్పిజి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది విద్యార్థులు తెలుగు సబ్జెక్టులోను ఫెయిల్ అవుతున్నారని, మాతృభాషలో ఫెయిల్ కాకుండా చూడాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగం పాఠశాలలకు ఇచ్చిన వివిధ రకాల సౌకర్యాలను తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. పాఠశాలల్లో డగ్ నిర్మూలన బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందన్నారు. కనీస సౌకర్యాల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఈఓ జనార్ధన్, ఎగ్జామసేషన్ బాధ్యులు స్వామి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## నేటితో ముగియునున్న

# 108 వారోత్సవాలు



మొదటి పేజి తరువాయి...

అప్పటి నుండి ఇప్పటి వరకు ఎంతో మంది క్షతగాత్రులను,గర్భిణీ స్త్రీలను ఎన్నో అత్యవసర పరిస్థితిలో రోగులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాపాయం నుండి కాపాడిన ఘనత 108 అంబులెన్స్‌లకే దక్కుతుంది.

**108 అంబులెన్స్‌లో అత్యాధునిక వైద్య పరికరాలు.** 108 అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్స అందించడమే కాకుండా రోజురోజుకు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ ఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ ద్వారా అంబులెన్స్‌లో బిసి ఆక్సిజన్ శాతం గుండె వేగం కొట్టుకునే విధానాన్ని ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ ద్వారా నమోదు చేసే పరికరం,హృదయ సంబంధిత వ్యాధులకు సంబంధించి ఏఈడి,మధుమేహ రోగులకు సంబంధించి గ్లూకోమీటర్,ఆక్సిజన్ సదుపాయం,రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులైన వారికి ప్రత్యేక స్ట్రక్చర్,స్ప్లింట్స్,పురుగుల మందు సేవించిన వారికి సెక్షన్ ఆపరేటర్ లారెన్గో స్కోప్,అంబు బ్యాగ్‌లు,వంటి సదుపాయాలతో పాటు అత్యవసర మందులతో రోగికి గోల్డెన్ అవర్‌లో అందాల్సిన ప్రాథమిక వైద్య చికిత్సను సుశిక్షులైన వైద్య సిబ్బంది చేత అంబులెన్స్‌లో అందించబడి రోగి ప్రాణప్రాయ స్థితి నుంచి కాపాడుతారు.

**నవజాత శిశువు నుండి వృద్దుల వరకు...** 108 అంబులెన్స్‌లు నవజాత శిశువు నుండి వృద్దుల వరకు అందించే ప్రాథమిక వైద్య చికిత్స అందిస్తారు.నవజాత శిశువుకు సంబంధించి నియోనోటల్ అంబులెన్స్‌ను ప్రత్యేకంగా రూపొందించారు.ఇది జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రికి అనుబంధంగా పనిచేస్తుంది.శిశువుకు సమస్య ఉందంటే మెరుగైన వైద్యం కోసం తరలించేందుకు ప్రత్యేక వ్యవస్థ,ఆక్సిజన్ సదుపాయంతో కూడిన వైద్య సేవలను అందిస్తూ ఆసుపత్రికి తరలిస్తారు.జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 12 అంబులెన్స్‌లు సేవలందిస్తున్నాయి.జగిత్యాల జిల్లావ్యాప్తంగా 9 లక్షల 85 వేల 417 జనాభా ఉండగా 82 వేల 118 మంది ఒక 108 అంబులెన్స్ ఉంది.ఆగస్టు 2023 నుండి 2024 ఆగస్టు వరకు 13 వేల 152 మందికి 108 అంబులెన్స్‌లు సేవలు అందించారు.వీరిలో రోడ్డుప్రమాదాల 2198 క్షతగ్రాతులకు,2068 మంది ప్రసూతి సేవలు,శ్వాసకు సంబంధించి 784,హృదయ సంబంధిత సేవలు 388,ఇతర సేవలు అందించారు.

**అత్యాధునిక టెక్నాలజీతో మరింత వేగంగా సేవలు...** 108 అంబులెన్స్‌లో జిపిఎస్ ఆధారిత వ్యవస్థ ద్వారా క్షతగాత్రునికి అవసరమైన సర్వీసును మరింత వేగంగా అందిస్తున్నారు.అత్యవసర వైద్య సేవలు అవసరం అనుకునేవారు 108 కికాల్ చేయగానే జిపిఎస్ ద్వారా సంబంధిత జిల్లా లోని దగ్గరలో ఉన్న అంబులెన్స్‌కు కేసును కేటాయిస్తారు.అంబులెన్స్‌లో ఉండే ట్యాబ్ ద్వారా బజర్ సౌండ్ రాగానే 30 సెకెండ్లలో అంబులెన్స్‌ను సిబ్బంది స్టార్ట్ అవుతారు.ఘటన స్థలానికి సిబ్బంది చేరుకునే సమయం దాదాపుగా పట్టణ ప్రాంతాల్లో 9.44 సెకన్లు,గ్రామీణ ప్రాంతాల్లో 12.22 సెకన్లలో చేరుకుంటుంది.ఆధునాతన వ్యవస్థ ద్వారా సంఘటన స్థలానికి దగ్గరలో ఉన్న అంబులెన్స్‌కు ఆటోమెటిగ్‌గా కేసు నమోదు అవుతుందని అన్నారు.

**గోల్డెన్ అవర్‌కు 108 అంబులెన్స్ అత్యంత ప్రాధాన్యం....** ఏదైనా సంఘటన జరిగినప్పుడు రోగికి సంఘటన జరిగిన సమయం నుండి వైద్య చికిత్స అందించే సమయానికి మద్యలో ఉన్న సమయాన్ని గోల్డెన్ అవర్ అంటారు.ఈ గోల్డెన్ అవర్‌లో ప్రాథమికంగా వైద్య చికిత్స అందక 63 శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు.గోల్డెన్ అవర్‌లో 108 అంబులెన్స్‌లు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని ఆసుపత్రికి చేరుకునే లోపు ప్రాథమిక వైద్య చికిత్సను సుశిక్షులైన వైద్య సిబ్బంది అందించి ఎంతోమందిని ప్రాణాపాయం నుండి రక్షిస్తున్నారు. సంవత్సరంలో చేసిన సేవల గాను ఆగస్టు 15 నుండి 31 వరకు 108 అంబులెన్స్ వారోత్సవాల నిర్వహణలో భాగంగా వారు చేసిన సేవలు పలువురు కొనియాడుతున్నారు.

**క్షతగాత్రులకు తక్షణమే వైద్య సేవలు**
**కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎస్‌కె సలీం**

అత్యాధునిక టెక్నాలజీతో తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు మెరుగైన ప్రాథమిక వైద్య శిక్షణ అందిస్తూ ప్రాణాపాయ స్థితి 108 అంబులెన్స్‌లు రక్షిస్తున్నాయి.అత్యధిక వైద్య పరికరాలతో మారుతున్న కాలానికి అనుగుణంగా సుశిక్షులైన వైద్య సిబ్బందితో 108 అంబులెన్స్ వైద్య సేవలు అత్యవసర పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రసూతి సమయంలో ప్రాంతానికి వెళ్లి ప్రథమ చికిత్సలు అందజేసి మెరుగైన వైద్యానికి ఆసుపత్రి మిత్రులకు తరలించి ప్రాణాలు కాపాడడం జరుగుతుందన్నారు.



## ఓటరు జాబిత పరిశీలన

పెగడపల్లి- ప్రభాతవార్త :

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటరు జాబితను సిద్ధం



చేస్తున్నట్లు ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది శుక్రవారం జిల్లా కలెక్టర్ అదేశానుసారం ఓటరు జాబితాను వార్డుల వారిగా వేరు చేసి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదును విజయవతం చేయాలి

పెగడపల్లి- ప్రభాతవార్త :


బిజెపి పార్టీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పార్టీ



మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి బూతులో 200 మందిని చేర్పించాలని మండలంలోని అన్ని గ్రామలకు ఇన్‌చార్జ్‌లను నియమించామని ప్రతి ఒక్కరు బాధ్యతగా చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల సభ్యత్వ ఇంచార్జ్ చింతకింది అనసూర్య, నాయకులు కొత్తూరి బాబు, పల్లె మోహన్ రెడ్డి, రాజేశం,గట్టయ్య, తిరుపతి, కాశెట్టి రాజు, అంజన్న, బీరయ్య, తిరుమల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నాగమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని ఆరవెల్లి గ్రామంలో ఉన్న నాయకురాలు గుడికి శ్రావణ మాసం సందర్భంగా నాగమ్మ జాతరకు శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు దాసారపు రాధాకృష్ణ తండ్రి రాజవీరు గత ఐదు రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా తమ గ్రామ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం పాత్రికేయుని ఇంటికి చేరుకోని దివంగత రాజవీరు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో ఆయన మృతికి గల కారణాలను తెలుసుకోని ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నీల కుమార్, మాజీ ఉప సర్పంచ్ భానుచందర్, బిఆర్ఎస్ నేతలు తాళ్ళపల్లి మహేష్, ఒరెం మధు, చైతన్య, పున్నంతో పాటు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు సర్వీస్ రూల్, ఇతర డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి

**-- ఎస్‌జిటి లకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి**

కమలాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఆగస్టు 30, 2024 న కమలాపూర్ మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి, శనిగరం, ఉప్పల్, భీంపల్లి, కమలాపూర్ గ్రామాల్లోని ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశాలను ఏర్పాటు చేసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై చర్చించారు. ఈ సమావేశాలకు హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ లు



మాట్లాడుతూ.... కోర్టు పరిధీలోని సాంకేతిక సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్‌రూల్స్ ను వెంటనే రూపొందించి ఎంఈవో, జూనియర్ లెక్చరర్ పోస్టులను ప్రయోషన్ ల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి డిఈడితో పాటు బిఈడి అర్హత కలిగిన ఎస్‌జిటి ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలుగా ఉన్న ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణలు మాట్లాడుతూ... పిఆర్‌సి కమిటి నివేదికను తెప్పించుకోని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేయాలని, 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కనీస మూల వేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికి మినిమం టైం స్కేల్స్ ను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలను స్వాధీనం చేసుకోని జీరో వన్ జోరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లో టిపిటిఎఫ్ నాయకులు బత్తిని శ్రీరామాంజ నేయులు, గొడిశాల రమేష్, ఉజ్జెతుల రాజు, బైరోజు వెంకటేశ్వర్లు, లకుం భాస్కర్, నిగ్గుల బిక్షపతి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిష్టంపేట లో పౌర హక్కుల దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కిష్టంపేట గ్రామంలోని దళిత కాలనీలో శుక్రవారం పౌరహక్కుల దినోత్స వం జరిగింది. దీనికి రెవెన్యూ పరిశీలకుడు నర్స య్య, ఎంపివో సురేందర్, గ్రామ కార్యదర్శితో పాటు అంబేద్కర్ సంఘం నేతలు పాల్గొనగా రెవెన్యూ పరిశీలకుడు నర్స య్య, ఎంపివో లు కాలనీ వాసులతో దేవాలయాల్లో ప్రవేశ నిరాకరణ, హోటళ్ళో రెండు గ్లాస్ ల పద్ధతి, కులం పేరుతో దూషించడం లాంటి వాటిపై చర్చించగా ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు.

**-- వివిధ శాఖల అధికారులు గైర్హాజరు....**

మండలంలోని కిష్టంపేట దళిత కాలనీలో జరిగిన సివిల్ రైట్స్ డే కు మండలంలోని అన్ని విభాగాల మండల స్థాయి అధికారులు పాల్గొనాలని మండల తహశీల్దార్ ప్రకటన జారీ చేసిన రెవెన్యూ మండల పరిషత్ అధికారి హాజరు కాగా మిగతా శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.



## నేరాలు-దారుణాలు

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నియంత్రణ

**-- డాక్టర్ సంధ్యారాణి**

జమ్మికుంట, ప్రభాత వార్త:

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నియంత్రణలో ఉంటాయని డాక్టర్ సంధ్యారాణి అన్నారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధీలోని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలో గల ఆబాది జమ్మికుంట ఏరియాలో డాక్టర్ సంధ్యారాని ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 4 గురు జ్వర పీడితులకు మలేరియా కిట్స్ ద్వారా పరీక్షలు



నిర్వహించారు. అదే విధంగా మండలంలోని మడిపల్లి గ్రామంలో డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 54 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 6 గురు జ్వర పీడితులను గుర్తించి వారి రక్తపూతల నమూనాలను సేకరించి వైద్య పరీక్షల నిమత్తం ల్యాబ్ కి పంపించారు. అదే విధంగా గంద్రపల్లి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో కాలేజ్ లోని బాలికలకు డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 194 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పాఠశాలల్లోని బాలికలకు, గ్రామాల్లోని ప్రజలకు డాక్టర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవాల్సి న జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. హాస్టల్ లోని బాలికలకు రక్తహీనత, పోషకాహారం, చేతుల పరిశుభ్రత మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్లు సదానందం, అరుణ, కుసుమ కుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు సరళ, మణెమ్మ, వనజ, సంధ్య, ఆశా కార్యకర్తలు, హాస్టల్ ప్రిన్సి పల్ ఇందిరామని, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజ్యం మేలుతున్న ఫెయిల్యూర్ గవర్నమెంట్

**-- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఓ మాట అధికారంలోకి వచ్చాక ఓ మాట మాట్లాడుతుందని, ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేకుండా పోయిందని, ప్రభుత్వ ఫెయిల్యూర్స్, ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి రోజుకో రాజకీయ డ్రామా చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. శుక్రవారం జమ్మికుంట బిజెపి శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కాలం అవుతున్న ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ఇటీవల అమలు చేసిన రుణమాఫీ అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. పోలింగ్ బూత్ లక్ష్యంగా సభ్యత్వ నమోదు జరగాలని, పోలింగ్ బూత్ నుండి కొత్తగా 200 కు పైగా నూతన సభ్యత్వాలు చేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపల్లి సంపత్ రావు, మాజీ జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మండల ప్రధాన కార్యదర్శిలు రామిడి సురేందర్ రెడ్డి, పుల్లూరు ఈశ్వర్, మాజీ సర్పంచ్ మాచినపల్లి తిరుపతి, దళిత మోర్చా అధ్యక్షులు రాచపల్లి కుమార్, సభ్యత్వ సహ ప్రముఖులు లింగమూర్తి కొండ హరీష్, బూత్‌కమిటి అధ్యక్షులు సామమూర్తి సంపత్ రావు, రమేష్, విక్రమ్ పాల్గొన్నారు.



## జువ్వాడిని కలిసిన ఎస్సై శ్రీకాంత్

**కోరుట్ల, ప్రభాతవార్త**



కోరుట్ల ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావును మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ శాంతిభ ద్రతల పరిరక్షణకు పాటుపడాలని, చట్ట వ్యతిరేక పనులు చేపుడుతన్న వారు ఎంతటి వారైన విడిచిపెట్టవద్దని ఎస్సైను కోరారు.

## కొద్దిపాటి వర్షానికే రాకపోకలకు అంతరాయం

**మేడిపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని కొండాపూర్ గ్రామం నుండి విలయతాబాద్ వెళ్లే దారిలో



గల కొండాపూర్ చెరువు మత్తడి దూకి నీరు రోడ్డు పైకి రావడంతో చిన్నపాటి వర్షానికే రాకపోకలకు అంతరాయం కలిగింది. కొండాపూర్ గ్రామంలోని చెరువు వర్షాకాలంలో నిండిన ప్రతిసారి గ్రామ రైతులకు, ఆ రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలోని మత్తడి వద్ద బ్రిడ్జీ నిర్మాణానికి కోసం గత ప్రభుత్వం హయంలో ఎన్నో వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకునే నాథుడే లేడన్నారు. ప్రస్తుత ఎమె మ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరువ చూపి గ్రామాల మధ్య బ్రిడ్జీ నిర్మాణం చేసి ప్రజల ఇక్కట్లు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీరాముల అమరేందర్‌కు సన్మానం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కోరుట్ల మార్కెట్ కమిటీని ఇటీవల నియమించగా డైరెక్టర్‌గా నియమితులైన శ్రీరాముల అమరేందర్‌ను



మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మార్గం నరేష్, యతిరాజం నర్సయ్య, ముత్యాల రమేష్ , చెట్లపల్లి సాగర్, మార్గం ప్రతాప్, గాండ్ల స్వామి, రవి, గంగాధర్, ప్రవీణ్, నాగరాజు, జీవన్, చిన్నవెంకటి, భూమేష్, భారత్, అక్షయ్, జీవన్, రవి, మహిపాల్, మహేష్, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి ఆలయ హుండీ లెక్కింపు

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయంలోని మహా మండపంలో శ్రీసాయి హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా రూ. 5లక్షల 9వేల 726 నగదుతో పాటూ 1కిలో 60గ్రాముల మిశ్రమ వెండి, 28గ్రాముల మిశ్రమ బంగారం ఆలయానికి ఆదాయంగా సమకూరింది. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు ఎస్.రాజమొగిలి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కాంతారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## బేతాళ స్వామి ఆలయంలో జువ్వాడి పూజలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన యెకీన్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బేతాళ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం



ఘనంగా నిర్వహించారు. ఆలయ శిఖర ప్రతిష్టాపన మహోత్సవంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని జువ్వాడి బ్రదర్స్‌కు అందజేశారు. అనంతంర భక్తుల విన్నపం మేరకు ఎస్‌డీఎఫ్ నిధులతో ఆలయ ప్రాంగణంలో బోరు చేయించారు. ఈ కార్యక్రమంలో యెకీన్‌పూర్ వార్డు కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ సీనియర్, మున్సిపల్ కౌన్సిలర్, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలి వైద్య ఖర్చుల కోసం ఎల్‌ఓసీ మంజూరీ

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని రవీంద్రరోడ్ ప్రాంతానికి చెందిన సబీనా బేగం అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరింది. వైద్య ఖర్చుల నిమ్మితం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రూ. 2లక్షల 50వేల చెక్కును మంజూరీ చేశారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్‌ఓసీ మంజూరీ చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పిఆర్‌టియూ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 30, ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్నం మండల టిఎస్‌పిఆర్‌టియూ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జగిత్యాల జిల్లా పిఆర్‌టియూ అధ్యక్షులు యల్లా అమర్‌నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిన పెల్లి ఆనంద్‌రావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా జె.అశోక్, ప్రధాన





కార్యదర్శిగా ఉలిసే వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా దాసరి నవీన్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఇస్రత్ యాస్మిన్, కార్యదర్శిగా పి.లింగయ్య, మహిళా కార్యదర్శిగా బి.గంగామణి ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ 11,12 జీవోలను సవరించి నూతనంగా 5400 ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోస్టులు మంజూరుకు కృషి చేస్తున్నారని రెండు పెండింగ్ డిఎలను సెప్టెంబర్ నెలలో ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య, జిల్లా బాధ్యులు ఈ శ్రీధర్, మద్దిరాల గణేష్, రాజ్ కుమార్, అశోక్, విశాల్, జనార్ధన్, త్రినాథ్‌లు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## నేరెళ్ల వారి కళ్యాణ కానుక అందజేత

**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 30, ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చేప్యాల



బాజన్న ప్రమీల దంపతుల కుమార్తె ఉషారాణి క్రాంతి కిరణ్‌ల వివాహానికి నేరెళ్ల వారి కళ్యాణ కానుక 5016 రూపాయల చెక్కును మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ శుభకార్యంలో పాల్గొని నవదంపతులకు చెక్కును అందజేశారు. ఇప్పటివరకు 67 జంటలకు నేరెళ్లవారి కళ్యాణ లక్ష్మి కానుకలు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడ్నాల రంజిత్, తాండ్రాల నవీన్, పసుల రత్నం తదితరలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 30, ప్రభాతవార్త :**

మండలంలోని గోధుర్, డబ్బా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను,



బిఎల్‌వోలు చేస్తున్న సర్వేను కోరుట్ల ఆర్డివో ఆనంద్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ నెల 5వ తేదీలోపు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు నమోదు, సవరణలు చేయాలని బిఎల్‌ఓలకు సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ ప్రసాద్ గిర్దవర్ రమేష్, బి.ఎల్.వోలు విజయలక్ష్మి, గంగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశవాణి హైదరబాద్‌లో పల్లె పాటలు పాడిన జానపద కళా బృందం

**పెగడపల్లి- ప్రభాతవార్త :** మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన శ్రీ పెద్దమ్మ తల్లి జానపద కళా బృందం ఆకాశవాణి హైదరబాద్‌లో ఈ నెల 27న మల్లన్న ఎల్లమ్మ తల్లి జానపద పల్లె పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు ఐతరవేని సుగుణవ్వ, బక్కవ్వ, ఐలవేని మల్లవ్వ, నర్సవ్వ, మాల రాజవ్వ, దావనవేని సత్తవ్వ పాల్గొన్నారు. ఆకాశవాణి హైదరబాద్‌లో పాటలు పాడిన కళా బృందం సభ్యులను గ్రామ, మండల ప్రజలు అభినంధించారు.



## సత్యాచారికి వేద విద్యా సామ్రాట్ బిరుదు ప్రదానం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

గొల్లపల్లి మండల లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచార్యులుకు వేద విద్యా సామ్రాట్ బిరుదు ప్రదానం చేసిన కాల్వ శ్రీరాంపూర్ వేద పాఠశాల వ్యవస్థాపకులు జగత్ మహా మునీశ్వరస్వామి



ఆశ్రమ పీఠాధిపతులు శ్రీరాజమౌళీశ్వర స్వామి,ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డు తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఇచ్చిన వేద విద్యా సామ్రాట్ బిరుదును కాల్వ శ్రీరాంపూర్ వేద పాఠశాల వ్యవస్థాపకులు జగత్ మహా మునీశ్వరస్వామి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీరాజమౌళీశ్వర స్వాముల వారి చేతుల మీదుగా అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ వేద పాఠశాలలో ప్రదానాచార్యుడిగా ఉంటూ ఎంతో మంది వేద విద్యార్థులకు స్మార్తం,జ్యోతిష్యం నేర్పిస్తూ ఎంతో కృషి చేస్తున్నారని వారి సేవలను గుర్తించి వారికి ఈ బిరుదు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో ఎంతో మంది వేద విద్యార్థులను తీర్చి దిద్దాలని సనాతన ధర్మం కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుకాల గోవర్ధన శాస్త్రి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల ఆధ్వర్యంలో వనమహోత్సవం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

పచ్చదనం పెంచడంతో పాటు పరిసరాలు ఆహ్లాదంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవంలో మేము సైతం అంటూ గొల్లపల్లి మండల పాత్రికేయులు,టిజిఎన్ పిడిసిఎల్ విద్యుత్



సిబ్బంది ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణంను కాపాడటానికి,వాతావరణాన్ని సమతుల్యతగా ఉంచడానికి చెట్లు ప్రధాన భూమికను పోషిస్తాయని పర్యావరణానికి చెట్లు ఎంతో మేలు చేస్తాయని వాటిని సంరక్షిస్తేనే జీవజాతి మనుగడ సాధ్యమని అన్నారు. స్వచ్ఛమైన గాలి,నీరు ఆహారాన్ని అందించే వృక్షాలను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తమ వంతు బాధ్యతగా 10 మొక్కలు నాటాలనే సంకల్పాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగిలి సత్యం,చౌటపల్లి తిరుపతి,అంకం భూమయ్య,ఖాజామియా ,ముస్తాఫా, కాలువ శ్రీనివాస్,విద్యుత్ సిబ్బంది ఎడిఇ వరుణ్‌కుమార్,ఎఇ దివాకర్‌రావు, సబ్ ఇంజనీర్లు దామోదర్,రాజు సిబ్బంది అనిల్,శేఖర్‌లు పాల్గొన్నారు.

## కళాశాలలో మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలి

### ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

*ధర్మపురి,ప్రభాతవార్త :*

విద్యార్థుల సౌకర్యం మేరకు కళాశాలలో మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధర్మపురిలో ఇటీవల పునఃప్రార



రంభించిన సంస్కృతాంధ్ర కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని గదులను పరిశీలించి కొనసాగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా నిర్మించిన మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ హాల్‌ను మైనార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో అన్ని వర్గాల పిల్లలకు హాస్టల్ సౌకర్యం కోసం ధర్మపురిలో ఇంటిగ్రేటెడ్ వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ముస్లిం మైనార్టీ నాయకుడు జైనొద్దీన్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,చీపిరిశెట్టి రాజేష్,సుముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి ఒక్కరిని ఆయురారోగ్యాలతో పోచమ్మ తల్లి చూడాలి

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని పురాణిపేట్ లోకమాత పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. జగిత్యాల ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన దేవాలయంలో లోక మాత పోచమ్మ తల్లి వార్షిక ఉత్సవ కమిటీ సభ్యులను హృదయ పూర్వక అభినందనలు తెలిపిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. యావత్ సమాజాన్ని సుఖ శాంతులతో ఆయూర్ ఆరోగ్యాలతో కొనసాగే విధంగా పోచమ్మ తల్లి ఆశీసులు అందరికీ ఉండాలని అమ్మవారిని వేడుకుంటూ జగిత్యాల పట్టణ ప్రజానీకానికి అందరికీ కూడా సుఖ శాంతులు కలిగే విధంగా లోకమాత ఆశీర్వచనాలు అందరికీ ఉండాలని కోరుతున్నానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ములాసపు లలిత,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## వెంకటాద్రి నగరికి నిలిచిన రాకపోకలు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లి నుండి మోతె శివారులో గల వెంకటాద్రి నగర్‌కు వెళ్లే వంతెన రహదారి కాలువ రాత్రి కురిసిన వర్షానికి



వాగు పొంగిపోవడంతో రోడ్డుపై నీరు వచ్చి రాకపోకలు నిలిచిపోయాయి. హరిహర నగర్‌లో ఉన్న ప్రజలు చాలా అవస్థలకు గురవుతున్నారు. జ్వరాల బారిన పడిన వారు ఆసుపత్రికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు భారీగేట్లను ఏర్పాటు చేసి కొద్దిసేపు రాకపోకలను నిలిపివేశారు. అత్యవసర పనులపై వెళ్లే వారిని జెసిబి సహాయంతో వాగును దాటించారు. దీనిపై ప్రభుత్వం శ్రద్ధ వహించి త్వరితగతిన వాగుపై ఎత్తైన వంతెన కట్టాలని వాగు పొంగిన ప్రతిసారి గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నామని ప్రభుత్వాధికారులు దీనిపై దృష్టిపెట్టి వంతెన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మహిళా శక్తి యూనిట్ సందర్శించిన ఐకెపి ఎపిడి

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

జగిత్యాల రూరల్ మండలం హైదర్‌పల్లి గ్రామానికి చెందిన స్వశక్తి సభ్యురాలు జిల్లా కేంద్రంలో టీ స్టాల్,మిల్క్ కేంద్రాన్ని జిల్లా ఐకెపి ఎపిడి చరణ్‌దాస్ సందర్శించారు. జిల్లాలో మహిళా సంఘాల సభ్యులకు జీవనోపాధి కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళా ఆర్థికాభివృద్ధి కోసం మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా వివిధ రకాల యూనిట్లను నెలకొల్పేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి పర్యవేక్షణతో వివిధ బ్యాంకుల ద్వారా బ్యాంక్ లింకేజి వ్యక్తిగత రుణాలు పియంఎస్‌యంఆ స్త్రీనిధి తదితర రుణాల ద్వారా సభ్యులకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని పాల కేంద్రాలు,నాటుకోళ్ల పారాలు,హోం ఫుడ్ చేపల ఔట్లెట్ యూనిట్,ఈవెంట్ మేనేజ్మెంట్ ఇలా 12 రకాల యూనిట్లను నెలకొల్పేందుకు ఐకెపి సిబ్బందితో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని అన్నారు. అంతకుముందు లక్ష్మీపూర్ మోతె ధరూర్ హస్నాబాద్ తదితర గ్రామాల్లో మహిళా శక్తి ద్వారా పాడి గేదెల పెంపకం నాటు కోళ్ల పెంపకం క్యాంటీన్‌ల ఏర్పాట్ల గూర్చి ఆసక్తి గల సభ్యులతో మాట్లాడి యూనిట్ల ఏర్పాటు గురించి పరిశీలించడం జరిగింది. కెడిసిసి బ్రాంచి మేనేజర్ మహ్మద్ మొయిజ్ పాషా జిల్లా డిపియం వెంకటేష్,ఏపియం వి.గంగాధర్,సిసిలు శ్రీనివాస్,గంగారాం, మరియు, మండల సమాఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ,గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు నాగరాణి స్త్రీనిధి సిబ్బంది రాణి సభ్యురాలు భవాని పలువురు విఓఎలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు స్వచ్ఛందంగా తరలిరావడం అభినందనీయం

### ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి

*భీమారం,ప్రభాతవార్త :*

అనేకమంది రైతులకు రుణమాఫీ,రైతు భరోసా అమలు కాకపోవడంతో నిరసనగా ఏ రాజకీయ పార్టీ ప్రమేయం లేకుండా రాజకీయాలకు అతీతంగా ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున రైతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా రాస్తారోకో కార్యక్రమానికి తరలివచ్చి తమ నిరసన గళాన్ని ప్రభుత్వానికి వినిపించి కదం తొక్కిన అన్నదాతలకు అలాగే ఈ కార్యక్రమం కోసం ఎంతో కృషి చేసినరెడ్డి సంఘం మండల కమిటీ సభ్యులకు అలాగే అన్ని గ్రామాల సంఘాల అధ్యక్షులకు,సభ్యులకు ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారులు అన్ని గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు



ఏర్పాటు చేసి గ్రామ సభ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. రైతు ధర్నా రాస్తారోకో కార్యక్రమానికి బందోబస్తు నిర్వహించిన ఎస్సైలకు,సహకరించిన పోలీస్ సిబ్బందికి, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన ఎమ్మార్వో వసంతకు,వ్యవసాయ అధికారి సాహిద్ అలికి రైతుల పక్షాన నరసింహారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**మల్లాపూర్, ఆగష్టు 30, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ కనకసోమేశ్వర స్వామి గుట్ట వద్ద కాంగ్రెస్ పార్టీలోకి శుక్రవారం రోజున భారీ చేరికలు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్



పార్టీలోకి సుమారు 300 మంది బిఆర్ఎస్, బిజెపి నుంచి చేరినట్లు తెలిపారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి సహకారంతో పార్టీలో చేరమన్నారు. మల్లాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆయూరి దశరథం, గౌరవ అధ్యక్షులు సిరిపురం రవీందర్, పెరుమళ్ళ రాజేందర్, దివాకర్, సురేష్ రెడ్డి, రాజేందర్ తదితరులకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

## అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు

**మెటుపల్లి అర్బన్, ఆగష్టు 30, ప్రభాతవార్త :**
పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మహాలక్ష్మి దేవాలయానికి అధ్యక్షుడు రాంబాబు వెళ్లి మొక్కులు చెల్లించికోవడం



జరిగింది. అనంతరం రాంబాబు మాట్లాడుతూ పాడిపంట పట్టణ, రాష్ట్ర ప్రజలందరూ రైతులందరూ సుఖంగా సంతోషంగా ఉండేలా వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు కార్యదర్శి ఎల్ మీ రవి కోశాధికారి లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్ వాసవి గార్డెన్, ఓటు కిరణ్ కుమార్ సేవాదళ్ అధ్యక్షులు, దొంతుల సంతోష్ యువజన సంఘం అధ్యక్షులు, చకినం కేదార్నాథ్ సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు, చింత లవ కుమార్ పాల్గొన్నారు.

## వావిలాలలో ఆయుష్ యునాని వృద్ధాప్య వైద్య శిబిరం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ ప్రభుత్వం 50 వయసు పై బడిన వృద్ధులకు వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రక్తపోటు, మధుమేహం, షుగర్, కీళ్ళ నొప్పులు, నడుము నొప్పి, అర్ధమొలలు గల రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ షబానా అజీజ్, ఫార్మాసిస్ట్ పావణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఎస్ఎన్ఓ సంపత్, ఏఎన్ఎం రమ, వావిలాల స్పెషల్ ఆఫీసర్ నవీన్, వావిలాల ఖాదీ సూపరిండెంట్ శ్రీనివాస్, మేనేజర్స్ సతీష్, సంతోష్, గ్రామ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి సభ్యత్వ నమోదు అత్యధికంగా చేయడమే లక్ష్యం

**మెటుపల్లి అర్బన్, ఆగష్టు 30, ప్రభాతవార్త :**
పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి శుక్రవారం



అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి మరియు సభ్యత్వ ఇంచార్జ్ పిసారి నర్సయ్య మాట్లాడుతూ ప్రతి బూత్ లో 200లకు పైగా సభ్యత్వ నమోదు చేయించాలని వారు దిశ నిర్దేశం చేశా రాబోయే స్థానిక ఎలక్షన్లలో అత్యధిక సర్పంచ్ ఎంపిటీసీ జడ్పిటిసి స్థానాలు కైవసం చేసుకొని రాష్ట్రంలోని బిజెపిని ముందంజలో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుకేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికేల నవీన్, బీజేవైఎం పట్టణ కన్వీనర్ సుంకేట విజయ్, రమేష్ యాదవ్, తోకల గంగా నరసయ్య ఆనంద్, సుంకి అశోక్, సునీత ప్రసాద్ లింగేశ్వర్, రాకేష్ రూపేష్, దేవరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మూలం మొక్కలు

### మున్సిపల్ చైర్మన్ సుజాత సత్యనారాయణ

**మెటుపల్లి, ఆగష్టు 30, ప్రభాతవార్త :**
పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలు దోహదపడతాయని మున్సిపల్ చైర్మన్ రాణవేని సుజాత సత్యనారాయణ



పేర్కొన్నారు. మెటుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ శాస్త్రీ చౌరస్తా వద్ద మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత సత్యనారాయణ మొక్కలు నాటారు. అలాగే నేషనల్ హైవే డివైడర్ల మధ్యన చెట్లను కటింగ్ చేస్తుండగా పరిశీలించారు. తదనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని, ఆరపేట శివారులో రోడ్డుకు ఇరువైపులా 100 మొక్కలను నాటుతున్నామని అన్నారు. మెటుపల్లి మున్సిపాలిటీని స్వచ్ఛ, పచ్చదనంగా తీర్చి దిద్దుతామని, శాస్త్రి చౌరస్తా ఫౌంటేన్లో వాటర్ లిల్లీపూలు ఏర్పాటు చేసామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు శుభ్రత పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఇంటి ఆవరణలో నీటి నిల్వ ఉంచవద్దని, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా అలాంటి లార్వా స్ప్రే, ప్రతిరోజు ఫాగింగ్ చేస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ నాగేశ్వరరావు, సానిటేషన్ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్, నిజాం, అశోక్, మహేష్, శేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవం

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం ఎలబాక గ్రామంలోని శ్రీ అభయాంజనేయ 11వ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు అభయాంజనేయునికి పాలాభిషేకం, పూల దండలు, అభిషేకం, హోమం కార్యక్రమంతో పాటు అన్నదానం నిర్వహించారు.

# మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## రుణమాఫీ కానీ రైతులు ఆన్‌లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలి

### -- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
రుణమాఫీ కానీ రైతులు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో శుక్రవారం రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ కాని



రైతుల వివరాలు వ్యవసాయ శాఖ అధికారులు ఆన్లైన్ లో ఎంట్రీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పరిశీలించి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రేషన్ కార్డు లేని వారికి సంబంధించి పంట రుణమాఫీ కొరకు సర్వే చేయడం జరుగుతున్నది. ఆన్లైన్ లో అప్లోడ్ చేయడానికి గ్రామాల వారీగా దరఖాస్తుల సేకరణ కోసం షెడ్యూల్ తయారు చేశారు. శుక్రవారం సైదాబాద్ గ్రామంలో సర్వే నిర్వహించగా ఈనెల 31 న పాపయ్యపల్లి, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో, సెప్టెంబర్ 2న నాగంపేట గ్రామంలో, 3న అంకుషాపూర్, మడిపల్లి గ్రామాలలో, 5న గండ్రపల్లి, శంభునిపల్లి, తనుగుల గ్రామాలలో, 6న కోరపల్లి, వెంకటేశ్వరపల్లి గ్రామాలలో, 9న వావిలాల, పాపక్కపల్లి గ్రామాలలో, 10న నాగారం, నగురం గ్రామాలలో, 11న విలాసాగర్ గ్రామంలో, 12న జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో సర్వే జరుగుతుందని వారు తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల అందరి ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలు, కుటుంబ సభ్యులు భూమి పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలు, కుటుంబ సభ్యుల బ్యాంక్ లోన్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలు, ధ్రువీకరణ పత్రాలతో పైన తెలిపిన సంబంధిత తేదిల వారీగా హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఖాదీర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**
వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు పూరెల్లి రవీందర్ కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట నారాయణ, ఉడుతల రాము, రాంబాబు, మహేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.





## అనుమతులు లేకుండా డిజేలు నడిపిస్తే కఠిన చర్యలు

### - సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

అనుమతులు లేకుండా డిజేలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పెద్దూర్‌లో డబుల్ బ్రెడ్ రూం వద్ద నిబంధనలకు విరుద్ధంగా డిజేను రోడ్డు అడ్డంగా పెట్టుకోని ఇబ్బందులు గురి చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డిజేలు న్విరహించిన రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డిజేలను పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించేఇన డిజేల యజమానులతో ఓటుగా నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గతంలో బైండోవర్ అయిన వ్యక్తులు మళ్లీ డిజేలు నడుపుతూ రోడ్డుపై అనవరసరంగా న్యూసెన్స్ చేస్తే తహసిల్దార్ ముందు బైండర్ చేసి ఫోర్ ఫీట్ చేయించి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు.డిజేలు ప్రజలకు ఇబ్బంది పెట్టే విధంగా నిడిపిస్తే 100డయల్ చేయాలని తెలిపారు.బ్లూకోర్ట్ సిబ్బంది పిర్యాదు మేరకు డిజే సిజ్ చేసి నవీన్ మల్లేష్,రంజిత్‌లపై కేసు నమోదు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు.



## జాతీయ పురస్కారానికి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయుడికి కలెక్టర్ అభినందన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

విద్యార్థుల సృజనాత్మకను రుపొందించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.జిల్లా ఉపాధ్యాయుడికి అత్యున్నత పురస్కారం పొందిన తాడురి సంపత్ కుమార్ రాష్ట్రపతి అవార్డుకు



ఎంపికయినందున కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రం నుండి రాష్ట్రపతి అవార్డుకు ఇద్దరు ఎంపిక కగా జిల్లాకు చెందిన సంపత్ ఎంపిక కావడవం ఎంతో సంతోషకరం అని అన్నారు. మిషన్ 100 అనే కార్యక్రమాన్ని మొదలు పెట్టి 53 మంది విద్యార్థులను అవిష్కర్తలుగా తీర్చిదిద్దారని ఇందులో 8మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి,16 మంది జాతీయ స్థాయి గెలుచుకున్నారని తెలిపారు.వీరి సేవలను భారత ప్రభుత్వ గుర్తించి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాని రాష్ట్రపతి చేతుల మీదుగా సెప్టెంబర్ 5వ తేదిన అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, జిల్లా సైన్ అధికారి దేవయ్య, పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శానిటరి ఇన్స్పెక్టర్ సత్యనారయణ అన్నారు. గాందీచౌక్ మార్కెట్ ఏరియాలో చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేసిన వారికి ఇన్‌స్పెక్టర్ శుక్రవారం జరిమాన విధించారు. ఒకరికి 1000రపాయిలు, మరోకరికి 500 రుపాయిలు జరిమాన విధించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని అన్నారు .మున్సిపల్ వాహనానికి చెత్తను అందివాలని అన్నారు. వీరి వెంట ఉమర్,వార్డు ఆఫీసర్ శేఖర్, దేవయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలల లైంగిక వేధింపులపై విద్యార్థులకు అవగాహన

రుద్రంగి, ప్రభాతవార్త.

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్ఐ అశోక్, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసులు శుక్రవారం బాలల లైంగిక



వేధింపులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలల హక్కులు, పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థినులపై, స్త్రీలపై జరుగుతున అసాంఘిక సంఘటనలు ఏ విధంగా ఎదుర్కోవాలి, షీ టీమ్ సహాయం ఏ విధంగా పొందాలని వివరించడం జరిగిందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేయాలని అన్నారు. షీ టీమ్‌కు సంబంధించిన వాట్సప్ నెంబర్ 8712656425, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు, ఐసిపిఎస్ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

### - సభలో పాల్గొన్న ఎపిఓ, అధికారులు

రుద్రంగి, ప్రభాతవార్త.

రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈజిఎస్‌లో భాగంగా జరిగిన అభివృద్ధి పనులపై ఉపాధి హామీ ఎపిఓ రాజయ్య శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సోషల్ ఆడిట్‌లో పనులకు వచ్చిన నగదు, చెల్లింపుల వివరాలు గ్రామస్తులకు, ప్రజాప్రతినిధులకు వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎ ధనుజయ్, కార్యదర్శి రాందాస్, సోషల్ ఆడిట్ అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన కాంగ్రెస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన గొడిసెల కరుణాకర్ అనే వ్యక్తికి సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆ వ్యక్తికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులకు కరుణాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసాని శ్రీనివాస్ గౌడ్, దువ్వాసి దేవరాజ్, బొల్లం మహిపాల్ రెడ్డి, పుర్మాని మల్లారెడ్డి, వెలిశాల వినోద్, వెలిశాల రవి, గొడిశెల కనకయ్య, బూరుగుపల్లి రాజు, గొడిశెల రాములు, కర్నె ముత్తయ్య తదితరులున్నారు.






## లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

### - ఆలయంలో భక్తిశ్రద్ధలతో మహిళల కుంకుమ పూజలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

శ్రావణ మాసం చివరి శుక్రవారంను పురస్కరించుకొని లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ



పూజలు ఘనంగా నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారిని కొలువు దీర్చి కుంకుమ పూజ చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య భక్తి శ్రద్ధలతో మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబ సభ్యులు బాగుండాలని పూజలు చేసి మొక్కులు చెల్లించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.


తంగళ్ళపల్లి మండలంలోని అంకిరెడ్డి పల్లె గ్రామంలో కళ్లెం లచ్చిరెడ్డి అనే



వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కు మంజూరు కాగా, కాంగ్రెస్ నేతలు అతని ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుస్తుందని అన్నారు. సిఎంఆర్ఎఫ్ పేదలకు వరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కళ్లెం మధు, యూత్ అధ్యక్షుడు రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పొన్నాల పరశురాం, బాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాఘవ రెడ్డి, మాధవ రెడ్డి, రాజిరెడ్డి, నాగిరెడ్డి, రాజు, తిరుపతి, లచ్చయ్య తదితరులున్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడావల్సి బాధ్యత అధికారులదే

**ప్రభుత్వ భూమిని గజం ఆక్రమించుకున్న ఉద్యమం తప్పదు.. మాజీ జెడ్పిటిసి శ్యాం**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** జమ్మికుంట మండలంలోని సర్వే నెంబర్ 629, 467, 286లో గల విలువైన ప్రభుత్వ భూములను కాపాడవల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని మాజీ జెడ్పిటిసి సభ్యుడు శ్రీరాం శ్యాం అన్నారు. గురువారం జమ్మికుంట తహసిల్దార్‌కు ప్రభుత్వ భూములు రక్షించాలంటూ వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో అధికారుల అండదండలతో, నాయకుల సహాకారంతో కొట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయని ఆయన అన్నారు. అధికారులు సైతం కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారని, ఒకప్పటి ప్రభుత్వ భూమి ఇప్పుడు ప్రైవేట్ భూమిగా ఎలా మారుతుందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఒకప్పటి పెసరుబండ ప్రభుత్వ భూమిని జమ్మికుంటలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరికి తెలుసని, ఈ ప్రభుత్వ భూమిలో 30సంవత్సరాల క్రితం రాష్ట్ర క్యాబినేట్ తెలుగుదేశం మంత్రి దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి, అప్పటి జిల్లా కలెక్టర్, అప్పటి రెవెన్యూ అధికారులు ఒడ్డెర సంఘ భవనం కోసం శంకుస్థాపన చేసిన విషయాన్ని మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం గుర్తుచేసారు. అలాంటి భూమి నేడు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్లిందని దీని వెనుక నాయకులు, అధికారుల పాత్ర ఉందని శ్రీరాం శ్యాం నిప్పులు చెరిగారు. ఒక జిల్లా జడ్జి స్థాయి అధికారి అప్పుడు సర్వే చేసి ఆ స్థలం ప్రభుత్వానిది అని తేల్చి చెప్పారు. నేడు సర్వే చేసిన డివిజన్ అధికారి ఆ స్థలం పట్టాదారికే చెందుతుందని చెప్పడం హస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఈ విషయంపై అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని గతంలో ఇచ్చిన అధికారిది తప్ప..? లేక ఇప్పుడు సర్వే చేసిన అదికారుల తప్ప త్వరలోనే ఆ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులూటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఒకే శాఖలో పనిచేసే ఇద్దరు అధికారులు రెండు రకాలుగా సర్వే రిపోర్టులు ఇవ్వడం వెనుక పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారాయని స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడే విషయంలో వెనెక్కి తగ్గేదేలేదని గజం భూమి కూడా కబ్జాదారులకు చెందకుండా ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. 629లో కొట్లాది రూపాయల విలువైన భూమి అన్యాక్రాంతం అవుతున్న అధికారులు స్పందించడం లేదని ఆయన మండిపడ్డారు. భూ కబ్జాదారులకు అధికారులు వత్తాసు పలకడం సరైన పద్దతి కాదని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అమరేందర్, సంపత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు

**- పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం**

**- మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున స్వామి**



**మంథని - ప్రభాతవార్త:** వర్షాకాలం సీజనల్ వ్యాదుల బారిన ప్రజలు పడకుండా మున్సిపల్ పరిధిలో అన్నివిధాలుగా ముందుజాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా ప్రతే ్యక పారిశుద్య నివారణ కార్యక్రమాన్ని తీసుకుని వార్డుల వారిగా అమలు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామి తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ పరిదిలోని 13 వార్డుల్లో వార్డు ఆఫీసర్లు, ఆశావర్కర్లు, మెప్మా,ఆరి ్పలు వారికి కేటాయించిన వార్డుల్లో టీంలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సర్వే చేస్తున్నారని దీనిలో ప్రజలు డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా, టైపాయిడ్ లాంటి జ్వరాలతో భాదపడే వారి వివరాలు సేకరించి వారికి తగిన విధంగా వైద్యం అందేట్ల చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా వార్డు వ వారిగా ప్రజలకు సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించటంతో పాటు ఇంటి ఆవరణలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని పరిసరా పరిశుభ్రతపైన ఆయన ప్రజలు అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలోభాగంగా వార్డులో పర్యటిస్తు వర్షపు నీరు నిల్వ ఉండే వస్తువులను కూలర్స్, కొబ్బరి బొండాలు, ప్లాట్స్, ట్యూబ్‌లు మొదలైన వాటిని ఇంటి ఆవరణంలో నుండి తొలగించి వేస్తున్నారు. అదేవిధంగా గృహ యజమానులకు వీటిపైన అవగాహన కల్పిస్తున్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీల ద్వార ఆటోల ద్వార సీజనల్ వ్యాదుల గురించి ప్రజలకకు అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులో ప్రత్యేక వాహనాల ద్వార చెత్తచెదారాన్ని తొలగించి వేస్తున్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పారిశుద్య నివారణలో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహాకరించాలని అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిల్వనీటిని లేకుండా చూసుకోవాలన్నారు.

# భూకబ్జా ఆరోపణల నేపథ్యంలో గంగుల అనుచరుడు అరెస్టు

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అనుచరుడు ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా ప్రెసిడెంట్ చిట్టుమల్ల శ్రీనివాస్‌ను శుక్రవారం కరీంనగర్ పోలీసులు భూకబ్జా ఆరోపణల నేపథ్యంలో అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ సంఘటన కరీంనగర్‌లో చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా గంగుల ప్రధాన అనుచరుడిగా పేరు ఉన్న చిట్టిమళ్ళ శ్రీనివాస్‌పై గతంలో అనేక ఆరోపణలు జోరుగా ప్రచారం జరిగినప్పటికీ పోలీసులు ఆ దిశగా దృష్టి సారించలేదు. కాగా ప్రస్తుతం శ్రీనివాస్‌పై పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష్యనే అంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

# తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం

**సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జెఎసి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా జెఎసి చైర్మన్ భోగ శశిధర్,సెక్రెటరీ జనరల్ గంగుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ భాగస్వామ్య సంఘాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం జిల్లాలోని ఇరిగేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఉద్యోగుల పాలిటి వరంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి నిరసనగా సెప్టెంబర్ ఒకటవ తేదిన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ,నల్ల బ్యాడ్జీలు ధరించి,ప్లకార్డులతో జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం నుంచి ఉదయం 10.30 గంటలకు బయలుదేరి తహశీల్ చౌరస్తా వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన ప్రదర్శన చేయాలని కమిటీ నిర్ణయించింది.ఈ ర్యాలీలో జెఎసి భాగస్వామ్య సంఘ ప్రతినిధులు, ఉద్యోగ,ఉపాద్యాయ,పెన్షనర్లు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కని విని ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేంధర్‌రెడ్డి,టిజివో జిల్లా కార్యదర్శి మామిడి రమేష్,పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్,నాల్గవ తరగతి సంఘ అధ్యక్షులు గంగాధరి మహేష్,సర్వ సతీష్,మాన్య పవన్,మహేష్,నాయకులు రవిబాబు, డా.రాజేంధర్‌రెడ్డి, రవీంధర్,మధుకర్, గణేష్,ఉపాద్యాయ సంఘ నాయకులు మచ్చ శంకర్,గంగ నర్సయ్య,భోగ రమేష్,మల్లారెడ్డి,తుంగూరి సురేష్, శ్రీనివాస్‌గౌడ్, హరికిరణ్, డా.శ్రీనివాస్, డా.సంతోష్, శ్రీనివాస్, పూర్ణచందర్, ఆనంద్, రాజ్కుమార్,అశోక్‌కుమార్,ముజాహిద్ ఖాన్,సంతోష్ నసీరుద్దీన్,తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ భాగస్వామ్య సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి కుటుంబ పోషకులుగా మారాలి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఇచ్చే స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు చేసుకొని, మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి కుటుంబ పోషకులుగా మారాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ కోర్సుల శిక్షణ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. శిక్షణ తరగతులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, సింగరేణ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల అభ్యున్నతికి ఖరు ్చకు వెనుకాడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిప్యూటీ పర్సనల్ మెనేజర్ వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు తదితరులున్నారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- డీఈవో మాధవి**



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పెద్దపల్లి డీఈవో మాధవి అన్నారు. శుక్రవారం ఎలిగేడు జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల కాంప్లెక్స్ ట్రైనింగును సందర్శించారు. ఉపాధ్యాయుల ట్రైనింగ్ వివరాలు ఫ్రీ టెస్ట్ బేస్ లైన్ స్మార్ట్ గోల్ వాటిపై రిసోర్స్ పర్సన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ బోధనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల మానసిక స్థాయిని బట్టి ఏ విధంగా బోధన చేస్తే అర్థమవుతుందో పరిశీలించి బోధించాలన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం కోసం కృషి చేయాలి అన్నారు. హోంవర్క్ ప్రతి రోజు పూర్తిచేసుకోవాలని ప్రతి నెల మూడవ శనివారం పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులను పిలిపించాలని అదేశించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం దేవేంద్రరావు రిసోర్స్ పర్సన్ విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ కార్యాలయ సిబ్బందితో ఆకస్మికంగా సుల్తానాబాద్‌లో నిర్వహించనున్న దంత వైద్య శాలలు, ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ నిర్వహించారు. అనుమతులు లేకుండా నడుపుతున్న పిల్లల ఆసుపత్రి, రెండు దంత వైద్య శాలలకు నోటీసులు ఇచ్చి అనుమతులు పొందే వరకు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నడిపే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఆసుపత్రి నందు ధరల పట్టిక, సేవలు అందిస్తున్న డాక్టర్ల వివరాలు, సేవల వివరాలను రిసెప్షన్ కౌంటర్‌లో ప్రదర్శించాలని అన్నారు.



# అల్ఫోర్స్‌లో కామర్స్ క్లబ్ ప్రారంభ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో శుక్రవారం కామర్స్ క్లబ్ ప్రథమ సంవత్సర వేడుకలను కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అధ్యక్షతన, శాతవాహన యూనివర్సిటీ శాతవాహన యూనివర్సిటీ కామర్స్ విభాగాధిపతి డాక్టర్ డి.హరికాంత్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కామర్స్ క్లబ్‌ను లాంఛనంగా ప్రారంభించి, క్లబ్ నూతన లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.హరికాంత్ మాట్లాడుతూ.. కామర్స్ క్లబ్ నిర్వహణ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థిక అక్షరాస్యతని, అందిస్తుందని, కళాశాలలో ఈ విధమైన క్లబ్ ఏర్పాటు చేయడం ద్వారా కామర్స్ సంబంధిత విషయ పరిజ్ఞానం విద్యార్థులకు భవిష్యత్‌లో ఉపకరిస్తుందని తెలిపారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కామర్స్ రంగంలో ఉన్న వివిధ పరిశోధనలు, ఆర్థిక రంగంలో కామర్స్ యొక్క పాత్రను వివరిస్తూ తమ విద్యార్థినులు ఉద్యోగ సృష్టికర్తలుగా, వ్యాపార వ్యవస్థాపకులుగా రాణించడానికి కళాశాల విద్యార్థినులను తీర్చిదిద్దడం కొరకు అల్ఫోర్స్




యజమాన్యం కామర్స్ క్లబ్‌ని ఏరాప్టఉ చేసి, క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్స్, సెమినార్స్, ప్రదర్శనల ద్వారా విద్యార్థినుల నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి కార్యక్రమాల్ని రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కామర్స్ అధ్యాపక బృందం, నూతన అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యవర్గ సభ్యులందరు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## గన్నేరువరం నుండి బేగంపేట వరకు రోడ్డు నిర్మాణ పనులు



- ఎమ్మెల్యే సత్యనారయణతో కలిసి శంకుస్థాపన చేసిన బండి సంజయ్
- బండి సంజయ్, ఎమ్మెల్యేలకు గజమాలతో సత్కారం



**కరీంనగర్,ప్రభాతవార్త:** గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ నెరబేరబోతుంది. గన్నేరువంర నుండి మైలారం, ఖాసింపేట్, వడ్డూరు నుండి బేగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు షురు అయ్యాయి. రూ.32కోట్ల వ్యయంతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా బండి సంజయ్ సాయంత్రం గుండ్లపలనఇల చౌరస్తా వద్దకు రాగానే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన కార్యకర్తలతో ఎదురేగి స్వాగతం పలికారు. ఇద్దరూ కలిసి గన్నేరువరం చేరుకోగానే ప్రజలు గజమాలతో ఇరువురిని సతకరించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు, స్థానికులు సంజయ్‌పై పూల వర్షం కురిపించారు. బండి సంజయ్ రాకను స్వాగతిస్తూ పెద్ద ఎత్తున పెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు ఆయన రాగానే బాణాసంచా పేల్చి సంబురాలు చేసుకున్నారు. ప్రజల కోరిక మేరకు ఓపెన్ టాప్ జీప్‌పై ఎక్కిన బండి సంజయ్, కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలకు అభివాదం చేస్తూ దాదాపు కిలోమీటర్ వరకు ముందుకు సాగారు. అనంతరం గన్నేరువరం పోలీస్ స్టేషన్ వద్ద గన్నేరువం నుండి బేగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మణ పనులకు శంకుస్థాపన చేశారు. భారీగా తరలివచ్చిన ప్రజలు బండి సంజయ్‌తో సెల్ఫీ దిగేందుకు పోటీ పడ్డారు. అందరికీ అభివాదం చేస్తూ, సెల్ఫీలు దిగుతూ బండి సంజయ్ ముందుకుసాగారు.

# పెసరుబండ భూమిపై.. చేతులు మారిన సొమ్ములు.. తలకిందులైన పేదల తలరాతలు

- ఎమ్మార్వో కార్యాలయం ముందు.. ప్రజల పక్షాన రిలే నిరాహార దీక్షలు ప్రారంభం
- 70 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమి.. 7 సంవత్సరాలలో పట్టా భూమిగా ఎలా మారింది
- గత మూడు సర్వేలలో జిల్లా న్యాయమూర్తిచే విచారణలో ప్రభుత్వ భూమిగా వెల్లడైంది
- క్యాబినేట్ మంత్రి దివంగత ముద్దసాని ఆనాటి కలెక్టర్‌తో అదే భూమిలో శంకుస్థాపనలు చేసారు..
- 2021 ఉప ఎన్నికలలో ఆ భూమిలో నిర్మాణానికి ప్రభుత్వం 10లక్షలు నిధులు విడుదల చేస్తూ.. ప్రోసిడెంగ్ ఇచ్చింది
- ప్రభుత్వ భూమిని పట్టాభూమిగా మార్చిన ఆ డిటి ఎవరు..? సహకరిస్తున్న ఆ నలుగురు నాయకులు ఎవరు..?



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలు వ్యాపార కేంద్రంగా ఇండస్ట్రియల్ ఏరియాగా, విద్యాసంస్థల సముదాయంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గిడ్డంగులతో, బస్సు, రైలు సౌకర్యాలతో జమ్మికుంట పట్టణం నిత్యం జనం రద్దీతో పట్టణ వీదులు రైల్వేస్టేషన్, ప్రభుత్వ కార్యాలయాలు రద్దీతో కిటకిటలాడుతూ ఉంటాయి. కరీంనగర్ జిల్లాలోనే ఒకప్పుడు అత్యధికంగా ప్రభుత్వ భూములు ఉన్న ప్రాంతం జమ్మికుంట కావడంతో.. కేంద్ర ప్రభుత్వం దక్షిణ భారతదేశంలోనే రెండోవ కాటన్ మోడల్ మార్కెట్‌గా నిర్మాణం చేసింది. ఎఫ్‌సిఐ గోదాంలు, రాష్ట్ర ప్రభుత్వ గోదాములు నిర్మాణాలు జరిగిపోయాయి. 2014 నుండి 2023వరకు రాజకీయ పార్టీల నాయకులు భూ దందా కొనసాగించే దళారులు, అధికారులతో కుమ్మక్కై పట్టణంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి.. సర్వే నెంబర్ 629, 467, 286, 887లతో పాటు అనేక సర్వేనెంబర్‌లలో చెరువులు, కుంటల శిఖాలను సైతం కబ్జా చేసుకుని, సాగు చేయకున్న పట్టాదారు పాస్‌పుస్తకం తీసుకుని, నిన్న, మొన్నటి వరకు రైతుబంధు తీసుకున్న ఘన చరిత్ర ఈ ప్రాంత కొంతమంది ప్రజాప్రతినిధులది. జమ్మికుంట పట్టణంలో రైస్, కాటన్, ఇండస్ట్రీలతో పాటు ఇటుక బట్టీలు, గోదాంలలో హామాలీ, భవన నిర్మాణ పనుల్లో ఆరు రాష్ట్రాలకు చెందిన కార్మికులు, ఈ పట్టణంలో సుమారు మూడువేల మందికిపై చిలుకు జీవిస్తూ ఉంటారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత జమ్మికుంట పట్టణంలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంతంలో ఏకంగా 15ప్లాట్లను ఆక్రమించుకుని అమ్ముకున్న ఘన చరిత్ర కూడా ఈ ప్రాంతానికి ఉంది. జమ్మికుంట పట్టణానికి శిరస్సులా పోలీస్ స్టేషన్ ముందే ఉన్న పెసరబండగా పిలువబడే సర్వే నెంబర్ 467, 654 నెంబర్‌లలో ప్రభుత్వ భూమి ఉండడంతో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలోనే రాష్ట్ర క్యాబినేట్ దివంగత మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి, అప్పటి కరీంనగర్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కరీంనగర్ ఆర్డివోలు, జమ్మికుంట తహాసిల్దార్ అందరి సమక్షంలో పెసరబండ ప్రభుత్వ భూమిలో ఒడ్డెర సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్మాణం చేయడం జరిగింది. ఆ భూమిని అలాగే ఒడ్డెరులు కాపాడుకుంటూ రావడం జరిగింది. 2021హుజురాబాద్ ఉప ఎన్నిక సంక్షోభంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెసరబండ భూమిలో నిర్మించే ఒడ్డెర సంఘ భవన నిర్మాణానికి 10లక్షల రూపాయల నిధులు కేటాయిస్తూ.. ప్రొసిడింగ్ ఇచ్చింది. 2018వరకు ప్రభుత్వ రికార్డులలో ప్రభుత్వ భూమిగా ఉన్న 467, 654 భూముల సర్వే నెంబర్‌లు రికార్డులలో పట్టాభూములుగా మార్చిన ఆ డిప్యూటి తహాసిల్దార్‌ను బయటపెట్టాలి.. ఈ సంఘటనను గమనించిన ఒడ్డెరులు ప్రభుత్వం మా సంఘ భవనానికి కేటాయించిన స్థలం మాకే దక్కాలంటూ.. హుజురాబాద్ కోర్టును ఆశ్రయించారు. ఈ తతంగం అంత జరుగుతుండగానే... గడిచిన రెండు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీలోని ఇద్దరు వార్డు కౌన్సిలర్లు కొందరు ప్రజాప్రతినిధులు, నలుగురు భూ కబ్జాదారులు ఒక సిండికేట్‌గా ఏర్పడి ఒక ప్రైవేట్ వ్యక్తి చెందిన పట్టాభూమిగా దస్తావేజులు సృష్టించి ఆరు మాసాలుగా జమ్మికుంట పట్టణంలోని నిల్వ నీడలేని డబుల్ బెడ్‌రూంలు లేని, ఇందిరమ్మ ఇండ్లు లేని, రేకుల షెడ్డులో కిరాయి ఉంటున్న సుమారు 2600మంది నిరుపేదలు నివాసాలకు స్థలం సర్కారు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వారి ఆశల మీద నీళ్లు చల్లుతూ.. కొంత మంది భూ కబ్జాదారులు 10 గుంటలు మొదలుకుని 6ఎకరాల వరకు పట్టణంలో భూములను ఆక్రమించుకుని, కొట్లాది రూపాయల భూములు ఇప్పటికే అమ్ముకున్నారంటే.. అతిశయోక్తి కాదు.. అలాంటది పెసరుబండ భూమి అయిన 467, 654 సర్వే నెంబర్‌లపై భూమి మాకు ఉన్నదంటూ.. యండి ఖాజాహుస్సేన్ ఆయన కుమారుడు హుస్సేన్ హుజురాబాద్ కోర్టులో గత 30 సంవత్సరాలుగా విచారణ జరుగుతూనే ఉంది. 30 సంవత్సరాల కాలంలో ఈ పెసరబండ భూములపై జిల్లా ఉన్నతాధికారులు మూడు సార్లు జిల్లా అధికారులచే సర్వేలు చేయించి, ప్రభుత్వ భూమిగా తేల్చారు. ఇంక దానిపై.. కబ్జాదారులు తమదే భూమి అంటూ.. ప్రభుత్వ అధికార యంత్రాగాన్ని రాజకీయ నాయకల సహాకారంతో తప్పుదారి పట్టిస్తున్నారు. మూడు రోజుల క్రితం పెసరబండగా పిలువబడుతున్న 467 సర్వే నెంబర్‌లో 19 ఎకరాల 27 గుంటల భూమిని 10 గంటల పాటు సర్వే చేసారు. సర్వే చేసిన రోజు జిల్లా అధికారులు సర్కారు భూమి పదిలంగానే ఉందని, అనాధికారికంగా సూచనలు చేసారు. మూడు రోజుల్లో ఏం మాయ జరిగిందో..? జమ్మికుంట పెసరబండ సాక్షిగా పెద్దమొత్తంలో సోమ్ములు చేతులు మారడంతో.. ఒక్కసారిగా గరిబోళ్ల తలరాతలు తలకిందులయ్యే ప్రమాదం ఏర్పడడంతో.. శుక్రవారం జమ్మికుంట పట్టణానికి చెందిన మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో నాయకులు, ప్రజలు తహాసిల్దార్ కార్యాలయానికి తరలివెళ్లారు. దీనితో హుజురాబాద్ ఆర్డివో రమేష్‌బాబు హుటాహుటిన జమ్మికుంట ఎమ్మార్వో కార్యాలయానికి బయలుదేరి వచ్చారు.

**రిలే నిరాహార దీక్షలు ప్రారంభం..** 70 సంవత్సరాల ప్రభుత్వ రికార్డులలో 467, 654 సర్వే నెంబర్‌లలో ప్రభుత్వ భూమి చూపెడుతుండగా.. కొంత మంది ప్రజా ప్రతినిధులు ఒత్తిళ్ల మేరకు ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ యంత్రాంగం సర్వే కొలతలు తలకిందులు అయ్యాయని, పట్టణంలో ఒక్కసారిగా పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు భగ్గుమనడంతో.. అప్పటికప్పుడే.. పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యండి అక్బర్‌పాషా, సామాజిక కార్యకర్త గుర్రం మహేంద్రనాథ్‌లు శుక్రవారం స్థానిక తహాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అక్కడికి చేరుకున్న మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, పలువురు బిజెపి నేతలు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. బడుగు, బలహీన వర్గాల నేతలతో కలిసి, అక్కడి వచ్చిన హుజురాబాద్ ఆర్డివో రమేష్‌బాబును, జమ్మికుంట తహాసిల్దార్ రమేష్‌బాబులను భూ సర్వేలపై నిలదీసారు. గతంలో మూడు సార్లు సర్వేలు జరిపినప్పుడు జిల్లా అధికారులు ప్రభుత్వ భూమిగా గుర్తిస్తే.. ఇప్పుడే ఆ భూమి ఎలా ప్రైవేట్ భూమి అవుతుందని..? శ్రీరాం శ్యాం సూటిగా ప్రశ్నించారు. ఒకనాడు క్యాబినేట్ హోదా కల్గిన ఈ ప్రాంతానికి చెందిన రాష్ట్ర మంత్రి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ స్థలం ఈరోజు ఎలా పట్టాభూమి అవుతుందని ఆయన నిలదీసారు. దీనితో హుజురాబాద్ ఆర్డివో రమేష్ బాబు జరిగిన సర్వేలను పక్కనబెట్టి రీ సర్వేను తిరిగి చేయించవల్సిందిగా క్షుణ్ణంగా సమగ్రంగా పరిశీలించవల్సిందిగా జమ్మికుంట తహాసిల్దార్‌ను ఆర్డివో రమేష్‌బాబు ఆధేశించారు.

**ముఖ్యమంత్రికి పట్టణ ప్రజల విజ్ఞప్తి..** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో అనేక సర్వే నెంబర్‌లలో వంద ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిందని, భూ కబ్జాదారులు కొంత మంది నాయకులు అధికారులు కుమ్మక్కై.. కొట్లాది రూపాయల భూములు అమ్ముకున్నారని, అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేసారని, ఇప్పటికి 200 గజాల మొదలుకుని, 6 ఎకరాల వరకు కబ్జాదారుల చేతుల్లో ప్రభుత్వ భూమి ఉందని, పట్టణంలో నిలువ నీడలేని నిరుపేదలు రెండు వేల పై చిలుకు మంది ఉన్నారని, రాష్ట్రస్థాయి రెవెన్యూ అదికారితో పాటు కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ అభిషేక్ మహాంతిని జమ్మికుంటకు ప్రత్యేక అధికారిగా నియమించి, ఆయన సమక్షంలో ప్రభుత్వ భూములను రక్షించాలని ఒక్క అధికారితోనే సాధ్యమవుతుందని, గతంలో జమ్మికుంట పట్టణంలో పలువురు భూ కబ్జాదారులను 10 మాసాల క్రితం అక్రమాలకు పాల్పడకుండా కట్టడి చేసారని, ఈ ప్రాంతంపై సిపికి సంపూర్ణ అవగాహన ఉందని, హైద్రాబాద్ మాదిరిగానే జమ్మికుంట ప్రభుత్వ భూములను రక్షించాలని శుక్రవారం జమ్మికుంట పట్టణ నిరుపేద ప్రజలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి చేతులెత్తి విజ్ఞప్తి చేసారు.

## దివ్యాంగులకు ఆహారం, బిస్కెట్లు, పండ్ల పంపిణీ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శుక్రవారం చెర్మాల వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా 137ఏ డిస్ట్రిక్ గవర్నర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉజ్వల పార్క్ సమీపంలోని మానవికాస ప్రత్యేక పాఠశాలలో మానసిక దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఆహారం, బిస్కెట్లు, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, ఇ.కుమారస్వామి, గాలిపల్లి నాగేశ్వర్, చెర్మాల పల్లవి, చీకోటి శ్రీనివాస్ గాంధీ, కొంజర్ల మహేష్, పులాల శ్యామ్, ఎస్ఎల్ఎస్‌విఎం ప్రసాద్, పండుగ నగరాజు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 68వ ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాల భాగంగా జెండా ఆవిష్కరణ చేసి అండర్ 14,17 బాలికల కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ పోటీలను స్కూల్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ... విద్యార్థులు చదువులో, ఆటల్లో ముందు ఉండాలంటే తల్లిదండ్రులు ప్రోత్సహం తప్పనిసరి అని, విద్యార్థులు ప్రాథమిక దశలోనే క్రీడలను అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో గెలిచి జిల్లా, రాష్ట్రస్థాయి చేరుకోని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. క్రీడల్లో నైపుణ్యత కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ముందుకు సాగడానికి తప్పక నా ప్రోత్సహం ఉంటుందని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వం పెంపొందించుకోవడానికి వీలువుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బత్తుల భాస్కర్, ఎంపిడివో కృష్ణ ప్రసాద్, ఎంఈవో భాస్కరాచారి, మాజీ జడ్‌పిటిసి బత్తుల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, పిఈటి లు శ్రీనివాస్, నిత్యానందం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం, నాయకులు జనగాం శ్రీనివాస్, కీసర సంపత్, నాంపల్లి తిరుపతి, బుజ్జి చంద్రమౌళి, బండారు తిరుపతి, గాజుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో వన భోజనాలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



శ్రావణమాసం సందర్భంగా జమ్మికుంట పట్టణంలో సెప్టెంబర్ 1న కాటన్ మార్కెట్ యార్డులో ఆర్యవైశ్య కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే వన భోజనాల కార్యక్రమానికి ప్రతి ఒక్క ఆర్యవైశ్యులు హజరై విజయవంతం చేయాలని జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కెఆర్‌వి నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి వన భోజనాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పాటల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో పాల్గొని గెలుపొందిన వారికి మంచి బహుమతులు అందజేస్తామని తెలిపారు. అలాగే జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డ ఎలిమిళ్ళ రాజేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవోపా పట్టణ అధ్యక్షులు కెఆర్‌వి నర్సయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఎలిమిళ్ళ రాజేంద్ర ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం కరీంనగర్ జిల్లా యువజన శాఖ మాజీ అధ్యక్షులు యాద సతీష్, ఆర్యవైశ్య ప్రముఖులు వెనిశెట్టి ప్రకాష్, సూదం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ కోసం మంత్రికి వినతి


**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పదవి కోసం తనకు అవకాశం ఇవ్వాలని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం అందజేసినట్లు హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల తెలిపారు. హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పదవి మహిళలకు కేటాయించాలని, తాను కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా పని చేశానని, పార్టీ అభివృద్ధికి తాను చేసిన కృషిని గుర్తించి తనకు అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



బిఆర్ఎస్ నాయకుడు పోతరవేణి అనిల్ కుమార్ – తిరుమేశల వివాహ కార్యక్రమం శుక్రవారం హుజురాబాద్ సాయి రూప ఫంక్షన్ హాల్ లో జరగగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు కల్లెపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, ఊతరవేణి రాజకొంరమ్మ, నాయకులు గందె శ్రీనివాస్, ఎండి. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు వన్నెతెచ్చిన జమ్మికుంట చిన్నారి..

### రాష్ట్రపతి నిలయంలో.. బహుమతి ప్రధానం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



తెలుగు భాష పితమహునిగా పేరుపొందిన గిడుగు రామూర్తి పేరును అక్షరాల తెలుగు గడ్డపై నిలిపి.. తెలుగు భాషకు భాష దినోత్సవం నాడు హైద్రాబాద్‌లో జరిగిన తెలుగు భాష వకృత్వ పోటిలలో తెలుగు భాష పరిజ్ఞానానికి వన్నె తెచ్చిన చిన్నారి వలిపిరెడ్డి మనశ్వితకు గురువారం సాయంత్రం హైద్రాబాద్‌లోని రాష్ట్రపతి భవన్‌లో భవన్ మేనేజర్ చేతుల మీదుగా మనశ్విత ద్వితీయ బహుమతి అందుకుని జమ్మికుంటకు కీర్తి తెచ్చారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిపెరిగిన మనశ్విత కుటుంబ సభ్యుల సహాకారంతో హైద్రాబాద్‌లో 9వ తరగతి చదువుతుంది. చిన్ననాటి నుండి మాతృభాష తెలుగులో మనశ్విత మొదటిర్యాంకులో ఉంటూ మాట్లాడే వాడక భాషలో తెలంగాణ భాష పదజాలాన్ని అవలోలకంగా ఎదుటివారితో మాట్లాడుతూ తెలుగు భాషను పదం పదంలో రంజిపజేస్తుంది. ఈ సందర్భంగా మనశ్విత మాట్లాడుతూ మాతృభాష తెలుగు తర్వాతనే అంతర్జాతీయ భాష ఆంగ్ల భాషపై పట్టుసాధించాలని అప్పుడే అన్ని సబ్జెక్టులలో రాణించినవారమవుతామని చిన్నారి అనడం అందరిని ఆలోచింపజేసింది. తెలుగుభాష.. తెలంగాణ వాడుక భాషపై చిన్న వయస్సులోనే మనశ్విత భాషలో పరిపక్వత భావసారుప్యత కల్గినటువంటి చిన్నారిగా రాణిస్తూ వస్తుంది. కన్నతల్లి తర్వాత మాతృభాష మిన్న అని తన వకృత్వ పోటీలలో సభకు హాజరైన పెద్దలకు చాటిచెప్పిన మనశ్వితకు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి రావడం పట్ల హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, మనశ్వితను ఈ సందర్భంగా అభినందించారు.

## కొమిర లో పౌర హక్కుల దినోత్సవం

**ఓదెల, ప్రభాత వార్త:**



జాతీయ పౌర హక్కుల దినోత్సవంను పురస్కరించుకోని ఓదెల మండలంలోని కొమిరె గ్రామంలో దళిత కాలనీలో జాతీయ పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ బి. యాకన్న మాట్లాడుతూ... జాతి, కులం, మతం గాని వివక్షత లేకుండా సమాజంలో అందరూ సమానులూ అనే ఆలోచన అందరికి కలగాలని, అలాగే దళితులను ఎవరైనా కించపరిచినట్లయితే వారి హక్కులను కాలరాస్తున్నటువంటి సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని, వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ బి. యాకన్న, ఎంపిడివో జి. తిరుపతి, డిప్యూటి తహాశీల్దార్ అనిల్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి, దళిత సంఘాల నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసిని అందజేసిన ఎమ్మెల్యే విజ్జన్న

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య అనారోగ్య కారణంగా కారణంగా హైదరాబాదులోని నిమ్స్ అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సమాయ నిధి నుండి రెండు లక్షల 25 వేల ఎల్‌ఓసి చెక్కును శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వారి కుటుంబ సభ్యులకి అందజేశారు.



# పెండింగ్‌లోని డిఏ బకాయిలను విడుదల చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ డిమాండ్ చేశారు. మండలంలోని గర్రెపల్లిలో జరిగిన పిఆర్‌టియు సర్వసభ్య సమావేశంలో



ఆయన మాట్లాడారు.

**పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గం...**

పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా మహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కోటేశ్వర్ రావు, అసోసియేట్ అధ్యక్షునిగా మహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కోటేశ్వర రావు, అసోసియేట్ అధ్యక్షునిగా చిలగాని శివ శరణం, మహిళా ఉపాధ్యక్షురాలుగా సమత, కార్యదర్శిగా కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర పిఆర్‌టియు బాధ్యులు పాల్గొన్నారు.

# క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా పాస్టర్ బెజ్జాల ప్రభాకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

క్రైస్తవ హక్కుల రక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా పాస్టర్ బెజ్జాల ప్రభాకర్ నియమితులయ్యారు. గ్రేటర్ వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగిన



ప్రత్యేక సభలో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జాతీయ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జన్ను ఇర్మియా పాస్టర్ బెజ్జాల ప్రభాకర్‌ను జిల్లా అధ్యక్షునిగా నియమించారు. పాస్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ క్రైస్తవ హక్కుల రక్షణలో తమ ప్రతిజ్ఞను పునరుద్ధరించి, నిజమైన దివ్యమైన సేవ ద్వారా క్రైస్తవ సంఘానికి మరింత ప్రగతిని అందిస్తారని తెలిపారు. ఆయన తన నియామకానికి మద్దతు ఇచ్చిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ హక్కుల పరిరక్షణ, ఆత్మగౌరవం కోసం తన నిబద్ధతను వ్యక్తం చేశారు.

# విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ప్రజలకు సూచించారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా ఉదయం పట్టణంలోని 14వ వార్డు, 22వ వార్డులో కమిషనర్ ఆకుల వెంకటేష్ వార్డు కౌన్సెలర్లతో కలిసి వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రతి రోజూ మీ ఇంట్లో వెళ్లే తడి పొడి చెత్తను వేరు చేసి విజిల్ వేస్తూ వచ్చే మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని, అదేవిధంగా విష జ్వరాల పట్ల అప్రమత్తంగాఉండాలని, మీ ఇంటి చుట్టూ పక్కల వర్షపు నీరు, పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని అన్నారు. డ్రై డే ఫ్రైడే సందర్భంగా వార్డుల్లో అవగాహన కల్పించేందుకు మీ వద్దకు వచ్చే వార్డు ఆఫీసర్, మెప్మా ఆర్‌పిలకు, ఆశ వర్కర్లకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు షాహిదా, ఉప్పు స్వరూప, వార్డు ఆఫీసర్లు దిలీప్, శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంమోహన్ రెడ్డి, పులిపాక రాజు, జవాన్లు శ్రావణ్, చిన్న, కరుణాకర్, వేణు, మెప్మా ఎడిఎంసి మౌనిక, ఆర్‌పిలు వనజ, సరిత, ఒబిలు పాల్గొన్నారు.



# సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు పరచాలి

### - రేపు సిపిఎస్ పెన్షన్ విద్రోహ దినంగా నిరసన

### - తెలంగాణ ఉద్యోగ సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సెప్టెంబర్ 1న సిపిఎస్ పెన్షన్ విద్రోహ దినంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టినట్లు తెలంగాణ ఉద్యోగ సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ నుంచి బస్టాండ్ అంబేద్కర్ కూడలి మీదుగా తెలంగాణ అమరవీరుల



స్థూపం వరకు నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సిపిఎస్ ఉద్యోగులకు గొడ్డలి పెట్టులాంటిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు ఉద్యమిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 54 సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెఎసి పిలుపు మేరకు నిర్వహించే నిరసన కార్యక్రమాలకు జిల్లాల్లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ గుండు కృష్ణమూర్తి, ఎస్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు మెరుగు సతీష్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు లింగం శ్రీనివాస్, రవి కుమార్, జీవన్ రాజు, లక్ష్మణ్, కొమురయ్య, పురుషోత్తం రెడ్డి, ఎడిపల్లి సంతోష్, బ్రహ్మానంద రెడ్డి, ఖదీర్, రాజయ్య, రాజప్రసాద్, మనోహర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ తదితరులున్నారు.

# మరణంలోనూ మరో ఇద్దరికి చూపు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న నల్లవెల్లి కనకయ్య గుండెపోటుతో గురువారం మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ సలహాదారు నూక రమేష్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు నేత్రదానం పట్ల అవగాహన కల్పించడంతో వారు మృతుని నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో ఎల్‌విపి టెక్నిషియన్ గాజుల సతీష్ నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు. మరో ఇద్దరికి చూపును ప్రసాదించిన మృతుని కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి, కుమారుడు ఎన్.సునీల్ కుమార్, కూతుర్లు స్వప్న, మనోహరి, అల్లుడు ఎ.కుమార్‌కు ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ, జిఎం రెస్క్యూ కె.శ్రీనివాస్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి డాక్టర్ బీష్మాచారి, మారెల్లి రాజిరెడ్డి, చంద్రమౌళి, వాసు, దేవారెడ్డి, కవిత, అనంత రాములు, చందు, జూనియర్ ఇన్‌స్పెక్టర్ పి.యాదగిరి, సెక్యూరిటీ సిబ్బంది నీలం రవి, సంపత్ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

### - రామగుండం బిజెపి ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని రామగుండం బిజెపి ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. శుక్రవారం ఎన్టీపీసీ బచ్‌పన్



పాఠశాలలో నిర్వహించిన ఇన్వెస్టిచర్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. నైపుణ్యం, కమ్యూనికేషన్ డెవలప్‌మెంట్ కోసం ఇన్వెస్టిచర్ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. లీడర్స్ అందరూ మిగతా విద్యార్థులకు రోల్ మాడల్‌గా నిలవాలని సూచించారు. సమాజాభివృద్ధిలో విద్యార్థులదే తొలి మెట్టని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడ్డ లీడర్స్ స్కూల్ హెడ్ బాయ్ పి.స్నితిక్, హెడ్ గర్ల్ బి.హృదయ, స్పోర్ట్స్ క్యాప్టెన్ యశిక, స్పోర్ట్స్ వైస్ క్యాప్టెన్ అవంకిత్‌లకి బ్యాడ్జీలను ప్రదానం చేసి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ లావణ్య, ప్రిన్సిపాల్ ఆయేషా, రాజయ్య, టీచర్లు, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

# సెక్యూరిటీ గార్డ్‌కు ఘన నివాళి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా సెక్యూరిటీ విభాగంలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న నల్లవెల్లి కనకయ్య అకాల మరణం చెందగా, అతని భౌతిక ఖాయాన్ని ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ సందర్శించి, నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, సంస్థ పరమైన ఎలాంటి అవసరమచ్చిన పూర్తి సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కనకయ్య మరణానంతరం ఆత్మస్థైరం కోల్పోకుండా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట జూనియర్ ఇన్‌స్పెక్టర్ పి.యాదగిరి, సెక్యూరిటీ సిబ్బంది ఎ.నర్సయ్య, రామ్మూర్తి, నీలం రవి, సంపత్ కుమార్ తదితరులున్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

### దేశచరిత్రలోనే రైతులకు రెండు లక్షల ఋణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే
### ఘనంగా మానకొండూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం
### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారయణ



**మానకొండూర్, ప్రభాతవార్త :**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు మానకొండూర్ చెరువుకట్టవద్ద ఏఎంసీ పాలకవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డప్పుచప్పుళ్లతో, పూలవర్షం కురిపిస్తూ, క్రేన్ సహాయంతో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించి మార్కెట్ యార్డు ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. అనంతరం జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ అధ్యక్షతన ఏఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. మానకొండూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మ్రరి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్‌గా రామడి తిరుమల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే డైరెక్టర్లుగా రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, గాజుల వెంకటేశ్వర్లు, పాకాల వందన, మండల మహిపాల రెడ్డి, సాయిరి దేవయ్య, టేకుమల్ల అంజయ్య, వేల్పుగొండ రాజు, చలిగంటి ఓదెలు, మాతంగి సహదేవ్, దాసరి శ్రీనివాస్, బందెల మహేందర్, రావుల రవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం లో ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని, పదేళ్లుగా పార్టీని వీడకుండా పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి మార్కెట్ చైర్మన్, వైస్‌చైర్మన్, డైరెక్టర్లుగా నియమించినట్లు తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కలేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల ఋణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో సుమారుగా 31వేల కోట్ల రైతు ఋణాలను మాఫీ చేశామని, మండలంలో 8వేల మంది రైతులకు 55కోట్ల ఋణమాఫీ జరిగిందన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఋణమాఫీ కానీ 1800వందల మంది రైతులను అధికారులు గుర్తించారని వారికి త్వరలోనే ఋణమాఫీ చేయడం జరుగు తుందన్నారు. ఋణమాఫీ కానీ రైతులను రెచ్చగొట్టి రోడ్లపైకీ తీసుకువచ్చి ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నా యని అసహనం వ్యక్తం చేశారు. రైతులకు ఋణమాఫీ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రతిఫక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని రైతులను కోరారు. ఋణమాఫీ కానీ రైతుల ఇంటివద్దకు అధికారులు వచ్చి సర్వే చేసి అందరికీ ఋణమాఫీ జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మీడియా సమావేశంలో అసత్యపు ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారానే ఈరోజు అన్ని ప్రాజెక్టులకు నీరు పంపింగ్ చేయడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా మిడ్ మానేరు, అనంతగిరి రిజర్వాయర్, రంగనాయక సాగర్, ఎల్ఎండీ ప్రాజెక్టులోకి నెలరోజుల్లో 20 టీఎంసీల నీరు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రతిరోజు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోరుకునే పార్టీ అన్నారు. నీరు పంపింగ్ చేస్తున్న చేయడం లేదని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఏఎంసీ పాలకవర్గం సభ్యులు బాధ్యతతో వ్యవహరించి రైతుల మన్ననలు పొందాలని సూచించారు. అధికారం లేకున్నా పది సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడి పార్టీ బలోపేతానికి కృషిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ విస్మరించబోదని ఆయన తెలిపారు. అనంతరం మార్కెట్ చైర్మన్ ఓదెలుయాదవ్, వైస్‌చైర్మన్ తిరుమల్‌రెడ్డి, డైరెక్టర్లకు ఎమ్మెల్యే ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, మండల మహిళ అధ్యక్షురాలు దేవేంద్ర, చలిగంటి సంపత్, కనకం అశోక్, బుర్ర శ్రీకాంత్‌గౌడ్, కనకం కుమార్, ఎడ్ల శ్రీధర్, జడల రమేష్, శంకర్, ఎండి.ఇర్ఫాన్, సుభాష్, బక్కరెడ్డి, మహిళలు, రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై ద్వేషంతో రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎల్లంపల్లి ద్వారా నీళ్లు ఎత్తిపోసి లోయర్ మానేరు నింపాలి
### మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్



**మానకొండూర్, ప్రభాతవార్త :** కేసీఆర్‌పై ద్వేషంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్‌కుమార్ మాట్లాడుతూ కాళేశ్వరం పంపులను ఆన్ చేస్తే మళ్లీ రైతులకు కేసీఆర్ పేరు గుర్తుకు వస్తుందని మోటార్లు ఆన్ చేయకుండా వదిలేస్తున్నారని తెలిపారు. జులై, ఆగస్టు మాసాల్లో రోజుకు 10లక్షల క్యూసెక్కుల నీళ్లు, నేడు మేడిగడ్డ వద్ద 1.75లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా వెళ్లి సముద్రం పాలవుతున్నాయని అన్నారు. 35వేల క్యూసెక్కుల నీళ్లు ప్రవాహం ఉన్నా కూడా మేడి గడ్డ బ్యారేజ్ గేట్లు మూయకున్న కూడా వన్నెపల్లి పంపుహౌస్ ద్వారా నీళ్లను ఎత్తిపోయవచ్చని నీటిపారుదల అధికారులే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వర్షాలు లేక కరీంనగర్ ఎల్ఎండీ డ్యాం ఇప్పటికి నిండలేదు. ప్రభుత్వం కనీసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీళ్లను ఎత్తిపోసి మధ్యమానేరులోకి ఎత్తిపోసి అక్కడి నుంచి ఎల్ఎండీలోని విడుదల చేస్తే, కాకతీయ కెనాల్ ద్వారా తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, ఎల్కతుర్తి, కమలాపూర్, హుజురాబాద్, వరంగల్, హన్మకొండ, తొర్రూర్ వరకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. నీటి ఎత్తిపోతలపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాలని డిమాండ్ చేశారు. తమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కొర్రీలు పెడితేనే కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి మేడిగడ్డ వద్ద నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కాళేశ్వరం రీడిజైన్ చేసినప్పుడు కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ సమస్యలు తెలంగాణ కళ్లతో చూస్తేనే అర్థం అవుతుందన్నారు. మేడిగడ్డ వద్ద నిత్యం నీటి ప్రవాహం ఉంటుంది కాబట్టి ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకు అక్కడ బ్యారేజీ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెపల్లి పంపుహౌస్ ద్వారా నీళ్లు ఎత్తిపోతలను ప్రారంభించాలన్నారు. కన్నెపల్లి పంపులు ఆన్ చేసి లోయర్ మానేరు నింపితే సూర్యాపేట వరకు చెరువులు నిండే వీలు ఉంటుందన్నారు. ఇరిగేషన్ అధికారులు నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులకు లేఖలు రాసిన ఫలితం లేదన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీలు రైతు సమస్యలపై, ఈఅంశంపై స్పందించాలన్నారు. ఎల్లంపల్లి ద్వారా నీళ్లను ఎత్తిపోసి లోయర్ మానేరు నింపి రైతులను ఆదుకోవాలన్నారు. నవంబర్ నెలలో వరి పొలాలకు నీళ్లు ఎక్కువ అవసరం ఉంటుందని, వెంటనే ప్రభుత్వం నీళ్లు విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని లేనియెడల రైతుల పక్షాన టీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడి పోరాటం చేస్తుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పంతానికి పోయి నీళ్లు ఎత్తిపోయడం లేదని దీంతో రైతులు చాలా నష్టపోతున్నారని తెలిపారు. యాసంగి పంటకు అసలు నీళ్లు వస్తాయో లేదో అని రైతులు ఆగం అవుతున్నారని రైతులకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు పేరు ప్రతిష్టలు వస్తాయనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం(కన్నెపల్లి) పంపుహౌస్ మోటార్లు ఆన్ చేయడం లేదన్నారు. రాష్ట్ర రైతాంగా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు, కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, కేడీసీసీ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పిండి సందీప్, నామాల శ్రీనివాస్, అనిల్, జక్కుల నాగరాజుయాదవ్, కొట్టె రఘు, అశిక్‌రెడ్డి, అంజి పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ప్రారంభమైన ఎస్‌జిఎఫ్ క్రీడల మండల స్థాయి ఎంపిక పోటీలు

**చొప్పదండి ప్రబాతవార్త:**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి మైదానంలో చొప్పదండి మండల స్థాయి ఎజిఎఫ్ (స్కూల్ గేమ్ ఫెడరేషన్) కబడ్డి, ఖోఖో, వాలిబాల్ అండర్ 14, అండర్17 విభాగంలో బాలురకు జరిగిన క్రీడల ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయని మండల ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కోమురోజు కృష్ణ తెలిపారు. ఈ ఎంపిక పోటీలను ప్రారంభించిన జడ్పీహెచ్ఎస్ బాలురు పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం కె. శ్రీదర్ రెడ్డి మాట్లడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ముఖ్యంగా ఎస్‌జిఎఫ్ క్రీడలలో పాల్గొని జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో రాణించాలని అకాంక్షించారు. మండలంలో జడ్పీహెచ్ఎస్ బాలురు చొప్పదండి, జడ్పీహెచ్ఎస్ చొప్పదండి బాలికలు, జడ్పీహెచ్ఎస్ ఆర్నకొండ, జడ్పీహెచ్ఎస్ రాగంపేట, జడ్పీహెచ్ఎస్ గుమ్లాపూర్, రుక్మాపూర్ మోడల్ స్కూల్, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, సిద్దార్థ స్కూల్, వీణాధరి స్కూల్స్‌కు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు ఎంపిక పోటీలో పాల్గొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు ఎం. చంద్రశేఖర్, ఎస్. రాజ్‌కుమార్, బి. రాజ్‌కుమార్, ఆస్మా, స్వప్న, ఎం.విక్రమ్, ఎం. వంశీ, సతీష్, మహేష్, రాజు, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల బాలుర ఉపాధ్యాయులు జలపతి, వీరేందర్, ఎండిజలీల్ పాల్గొన్నారు.

## డ్రైనేజి పనులు ప్రారంభం



**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని ఒకటవ వార్డులో మూడు లక్షల రూపాయలతో నిర్మించే డ్రైనేజి పనులను ప్రారంభించడంతో పాటు మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన 12 లక్షల రూపాయల విలువల మినరల్ వాటర్ ప్లాంట్‌ను శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దాదాపు 57 లక్షల రూపాయల విలువ గల 247 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మేడిపల్లి సత్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం సభ



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెవెల్లి అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం సభ ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భినీలు బాలింతలు పిల్లలు పోషకాహారం తీసుకోవాలని పిల్లలను అంగన్‌వాడి కేంద్రానికి పంపించాలని పోషకాహార ప్రాముఖ్యత రక్తహీనత పై అవగాహన కల్పించారు. ప్రతి మహిళా వారి ఆరోగ్యం కోసం చొప్పదండి పి.హెచ్.సి. లో జరిగే ఆరోగ్య మహిళా ప్రోగ్రాంకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలనితెలిపారు. ప్రతి మహిళా కిచెన్ గార్డెన్ పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, స్కూల్ టీచర్ సుమలత, అంగన్‌వాడి టీచర్ పద్మాదేవి, ఆశ, సుశీల, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి సింగల్ విండోలో అవినీతి, అక్రమాలపై సిఐ విచారణ

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో భారీగా అవినీతి, అక్రమాలు జరుగగా, రైతుల రుణాలు పక్కదారి పట్టడంతో సహకార సంఘం సిఈఓ గంగారెడ్డిపై జిల్లా సహకార రిజిస్టర్ అరుణ్ జ్యోతి చందుర్తి



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సిఈఓ గంగారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై శుక్రవారం చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు సహకార సంఘానికి వెళ్లి డబ్బులు దుర్వినియోగంపై విచారణ చేపట్టారు. సహకార సంఘంలో 32లక్షల 34వేలు పక్కదారి పట్టినట్లు ఫిర్యాదు చేశారు. దీనిపై సిఐ ఇన్‌ఛార్జి సిఈఓ శ్రీ వర్ధన్ నుంచి వివరాలను సేకరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డబ్బులను దుర్వినియోగం చేసినట్లు ఉన్నతాధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సిఈఓ గంగారెడ్డిపై కేసు నమోదు కాగా, ముందస్తు బెయిల్ కోసం సిఈఓ గంగారెడ్డి ప్రయత్నాలు చేస్తుండగా, పోలీసులు సిఈఓ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఏది ఏమైనా చందుర్తి సింగల్ విండో వ్యవహార ఎటువైపు దారి తీస్తుందోనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త.**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుషష్టి ఉపచారములతో విశేష పూజలు నిర్వహించారు.



పునర్వాసు నక్షత్రం సందర్భంగా సీతారామచంద్ర స్వామి వారి అభిషేకం, సాయంత్రం సదస్యం గావించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం కురిసిన భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భక్తులు స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది.

మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు...

రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన మహాలక్ష్మి ఆలయంలో శ్రావణ చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అర్చన చేశారు. శాడోపచార పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ పట్టణానికి చెందిన సందనాల చిలకమ్మ అనారోగ్యంతో



మరణించగా, ఆమె కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సంజీవ్ శుక్రవారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో ఉడుతల రాము, కార్తీక్, మహేష్, రాంబాబు, సంతోష్ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి రెండు ఫ్యాన్ల బహుమతి

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల మండలం మోరపల్లి రూరల్ గ్రామానికి చెందిన గంగవ్వ



ఇటీవల ప్రమాదంలో నడుము చేయి ఫ్యాక్చర్ అయ్యింది. పదిహేను రోజుల క్రితం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు చేర్చగా డాక్టర్లు శస్త్ర చికిత్స చేసి డాక్టర్ పర్యవేక్షణలో గంగవ్వ కోలుకోవడం జరుగుతుంది ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు చేసిన సేవలు గాను నేడు గంగవ్వ కొడుకు లక్ష్మారెడ్డి బంధువులు ప్రభుత్వ ఆసుపత్రికి తమ వంతుగా రెండు ఫ్యాన్లను బహుకరించారు. డాక్టర్లు చేసిన సేవ అన్నివేళలో మందులు అందుబాటులో ఉండడం వల్ల కృతజ్ఞత తెలియజేశారు.

## గొల్లపల్లి రోడ్డులో రాకపోకలకు అంతరాయం

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాలలో గత అర్ధరాత్రి నుండి కురిసిన భారీ వర్షానికి జగిత్యాల-జాబితాపూర్ లక్ష్మిపూర్ గొల్లపల్లి మండలాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జగిత్యాల పట్టణ శివారు మోతె యందు గల హెచ్పీ పెట్రోల్ బంక్ వద్ద గల లోలెవెల్ వంతెనపై నుంచి భారీగా వరద నీరు రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ పోలీసులు లోలెవల్ వంతెన వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాహనదారులకు మోతె బైపాస్ మార్గంలో రాకపోకలు సాగించాలని సూచించారు.



# వేములవాడ వార్త

## వృద్ధాశ్రమంలో వైద్య పరీక్షలు

**జగిత్యాల,ప్రభాతవార్త :**

జగిత్యాల స్థానిక ప్రముఖ పుణ్యక్షేత్రమైన గుట్ట రాజేశ్వర స్వామి ఆలయ సమీపమున నందు గల శ్రీశివ గాయత్రి వృద్ధాశ్రమంలో శుక్రవారం రోజున



సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు ముందస్తుగా రక్త పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్స్ శ్రీనివాస్, నాగలింగం ఆశ్రమ నిర్వాహకులు కాలగిరి బాపురెడ్డి, డాక్టర్ చంద్రమౌళి, ఎల్లిమెల సత్తయ్య, రంగు రాజయ్య, కళాశ్రీ గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంచార్జీ సిడిపివో మమత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల సిడిపివో ఇంచార్జీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏ.మమత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఆలయాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఆలయాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ బ్రాహ్మణవాడ శ్రీరామ మందిరంలో శుక్రవారం టిటిడి ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల నిధులతో భజన మందిరం నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్. ఆలయంలోని శ్రీరాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకై టిటిడి నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఆలయాలకు నిధులు విషయంలో అడగకపోయినా చొరవ తీసుకొని మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని 9 ఆలయాలకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ జయశ్రీ, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, సభాపతి తీగుళ్ల సూర్యనారాయణశర్మ, బ్రాహ్మణ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సూరయ్యపల్లె శివారులో అనుమతి లేని నిర్మాణాలు

**మంథని - ప్రభాతవార్త**

మంథని మండలంలోని సూరయ్యపల్లె గ్రామపంచాయతీ శివారులోని 854 సర్వేనంబర్‌లో గ్రామపంచాయితీ అనుమతి లేకుండా నాలా పర్మిషన్



లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని జిల్లా అధికారులకు పలువురు ఫిర్యాదు చేశారు. వ్యవసాయ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు ప్రహారి గోడ నిర్మాణాలు చేశారని వారు పేర్కొన్నారు. అనుమతి లేకుండా నిర్మాణం చేసిన కట్టడాలపైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈవిషయంపైన సూరయ్యపల్లి ఇంఛార్జీ కార్యదర్శి పోచంను వివరణ అడుగగా 854 సర్వేనంబర్‌లో గ్రామపంచాయతీ, నాలా పర్మిషన్ లేకుండా కట్టడాలు కట్టినట్లుగా తమ దృష్టికి వచ్చిందని అక్రమంగా నిర్మాణం చేసిన వారికి నోటీసులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

## సర్పంచ్ ఎన్నికల నిర్వాహణపై సూచనలు

**మంథని - ప్రభాతవార్త**

రానున్న సర్పంచ్‌ల ఎన్నికల నిర్వాహణ కోసం జిల్లా పరిషత్తు సిఈవో



శుక్రవారం మంథని మండల పరిషత్తు కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో, ఎంపివో,కార్యదర్శులు ఇతర సిబ్బందితో ఆయన గ్రామాల వారిగా ఓటర్‌లిస్టు నమోదు తో పాటు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

### -- డిజెలకు అనుమతి లేదు

### -- మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్

**మల్యాల, ప్రభాత వార్త:**

వినాయక చవితి ఉత్సవాలకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద డిజె సిస్టంకి అనుమతి లేదని, మైక్ సిస్టం ద్వారా కూడా ధ్వని కాలుష్యం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయక మండపాలను రోడ్డు, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని, సరైన విద్యుత్ అనుమతులు పొంది మండపాల వద్ద అల్లర్లు జరగకుండా, విద్యుత్ దీపాలు ఇతర ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు కలగకుండా నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనం వరకి మండప నిర్వాహకులు పూర్తి బాధ్యత తీసుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.



## ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రుత్సవాలు జరుపుకోవాలి

### - శాంతి భద్రతలకై సహకరించాలి

### - గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

### - ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలో ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రుత్స వాలు జరుపుకోవాలని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ ప్రజలకు సూచించారు. శుక్రవారం ముత్తారం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు అన్ని వివరాలతో పోలీస్ స్టేషన్ తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని అన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవంతరాలు జరగకుండా ప్రజలు శాంతి యుత వాతావరణం వేడుకలను జరుపుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. సైబర్ నేరాల ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండవచ్చని సూచించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసానికి గురైతే డబ్బులు కోల్పోతే వెంటనే సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎఎస్ఐ వీరస్వామి, కానిస్టేబుల్స్ అశోక్, సంతోష్, విజయ్, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు



## తూతూ మంత్రంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

### - 77,500 రూపాయల రికవరీకి ఆదేశాలు

### - అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి పి.కొంరయ్య

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక తూతూ మంత్రంగా నిర్వహించారు. 14వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదికను ఎపిడి సత్యనారాయణతో కలిసి నిర్వహించారు. 01.04.2023 నుంచి 31.03.2024 వరకు జరిగిన పనులపై 14 గ్రామ పంచాయతీల్లో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఉపాధి హామీలతో 222 పనులు 24915690లతో నిర్వహించగా, కూలీలకు 24284039 మెటీరియల్‌కు 631651లు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 81 పనులు 33310125లతో నిర్వహించగా, కూలీలకు 22,436 మెటీరియల్‌కు 33287689 ఖర్చు చేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో పోతారం గ్రామ పంచాయతీలో నాలుగు పనులు 853651లతో నిర్వహించగా, కూలీలకు 397954 మెటీరియల్ 455697లు ఖర్చు చేశారు. ఈ నెల 15వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహించిన సోసల్ ఆడిట్‌కు 78వేలకు పైగా ఖర్చు కాగా, 14 గ్రామ పంచాయతీ పరిధిలో 77,500 రికవరీ చేశారు. ఈజిఎస్ పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని, పని వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, మొదటి సారి రికవరీ చేయడం జరుగుతుందని, రెండవసారిమాత్రం విధుల నుంచి తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెనేజర్ కె.గణేష్, అంబుడ్స్ మెన్ టి.శరత్ కుమార్, ఎంపిడిఓ ఎం.సురేష్, ఎంపిఓ కిరణ్, ఎపిఓ దయామణి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.




# మంథని వార్త

## జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం

### -- భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్

**మల్యాల, ప్రభాత వార్త:**

జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం అని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. మల్యాల మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం నీరజ



అధ్యక్షతన మహిళల రక్షణ మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ... సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢ నమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ మాంత్రికులు, భూత వైద్యులు మోసం చేసే కుట్రలను, సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల విద్యాధికారి కి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 9, 10వ తేదిలలో జరిగే టోకెన్ సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిడ్ డే మీల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ యాదవ్ హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పదివేల రూపాయల జీతాన్ని ఇస్తానని ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవాలని, ప్రతి నెల 5వ తేది లోపు బిల్లులు, జీతాలు చెల్లించాలని, మిగతా అదనపు చార్జీలు భారాన్ని ప్రభుత్వాలు భరించాలని అన్నారు. సెప్టెంబర్ 9,10 తేదిలలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని, సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా పరిష్కరించకపోతే అక్టోబర్ 14 నుండి నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని తెలిపారు. అలాగే పిఎఫ్, ఈఎస్ఐ, డ్రెస్ కోడ్ అమలు చేసి కనీస వేతనం 26వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిబొట్టు లక్ష్మి, నర్సయ్య, కొముయ్య, లావణ్య, ఐలవ్వ, కొమురవ్వ, నర్సవ్వ, రాజవ్వ, భారతవ్వ తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

### -సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ

### - బైండోవర్ అయిన వ్యక్తులకు జరిమాన విధింపు

### మరోకరికి వారెంట్ జారి

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త :

పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ తెలిపారు. శుక్రవారం నలుగురిని ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేసి జరిమాన విధించారు. మరోకరికి వారెంట్ జారి చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మానేరు వాగు నుండి అక్రమ ఇసుక



రవాణ చేస్తున్న లింగంపల్లి నర్సయ్యను ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేసిన అతిక్రమించి మళ్లి ఇసుక అక్రమ రవాణ చేసినందుకు నర్సయ్యపై కేసు నమోదు చేయగా ఎమ్మార్వో 15వేలు జరిమాన విధించారు. అనుమతి లేని బెల్ట్‌షాప్ నిర్వహకులు బల్వీర్ సింగ్, మల్లవ్వ, ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేయగా ఒక్క ఒక్కరికి 20వేల జరిమాన విధించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించేవిధంగా తుమ్మల శివ కుమార్ నిర్వహించడంతో ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేసిన మారనప్పటికి ఎమ్మార్వో వారెంట్ జారి చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి మీద అయినట్లు ముందుస్తు బైండోవర్ చేయటం జరుగుతుందని బైండోవర్ నందు తహసీల్దార్ నిర్దిశించిన గడువులోగా ఏదైన కేసు వారి మీద అయినట్లు జరిగితే బైండోవర్ చేయటం జరుగుతుందని అన్నారు. అట్టి వ్యక్తులు మారిటి మొత్తం జైలు శిక్ష అనుభవించల్సి ఉంటుందని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించకూడదు అని సిఐ తెలిపారు.

## వెంకటేశ్వర కూరగాయల మార్కెట్‌లో పోచమ్మ బోనాలు

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త :

పట్టణంలోని వెంకటేశ్వర కూరగాయల మార్కెట్‌లో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కూరగాయల మార్కెట్‌లో శ్రీమైసమ్మ



తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ హాజరయి బోనాలు ఎత్తుకోని పోచమ్మ తల్లికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు నిర్వహింపకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు పూర్ణ చందర్, శ్రీశైలం, నాయకులు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏఈఓ అందించిన సేవలు ప్రశంసనీయం

పెద్దపల్లి, (ప్రభాతవార్త.

క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు ఏఈఓ శ్వేత అందించిన సేవలు ప్రశంసనీయమని పెద్దపల్లి మండలం కనగర్తి మాజీ ఎంపిటిసి ఎడెల్లి శంకర్ అన్నారు. బ్రాహ్మణపల్లి వ్యవసాయ క్లస్టర్ ఏఈఓగా పని చేసి బదిలీపై వెళ్లి శ్వేతను శుక్రవారం కనగర్తిలో ఘనంగా సన్మానించారు. విధుల పట్ల అంకిత భావంతో శ్వేత పని చేసిందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అప్పన్నపేట సింగల్ విండో డైరెక్టర్ యెల్లంకి స్వామి, ఎలుకపల్లి సతీష్, యెల్లంకి రాయమల్లు, మడుపు నరసింహా రెడ్డి, కండె లింగయ్య తదితరులున్నారు.

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వచ్చేనా..?

### పనిభారం అంతా పంచాయతీ కార్యదర్శులకే..!!!

### - అందోళనలో మాజీ సర్పంచులు

ఎలిగేడు, (ప్రభాతవార్త :

అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్న బిల్లులు రావడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్డీలకు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని బిల్లులు వచ్చిన వడ్డీలకే సరిపోతుందని వాపోతున్నారు. గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను గత ప్రభుత్వం తమ ఖాతాల్లోకి వేసుకొని వాడుకొని చెల్లించకపోవడంతో మాజీ సర్పంచ్లకు బిల్లులు రాక కొంత మంది సర్పంచులు ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటనలు ఉన్నాయి. గ్రామాలకు మంజూరైన పనులను పై అధికారుల ఆదేశాలను పాటించి అప్పులు తెచ్చి పనులు పూర్తిచేసి ఏళ్ల గడుస్తున్న పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర నిరాశలో ఉన్నారు. మండలంలో ఓ మాజీ ప్రజాప్రతినిధి పెండింగ్ బిల్లును చెల్లించాలని ప్రజావాణిలో దరఖాస్తు చేయడం అప్పట్లో చర్చనీయాంశమైంది. బిల్లులకు సంబంధించిన ఎంబీలు తయారు చేసుకుని దరఖాస్తులు సమర్పించాలని గ్రామపంచాయతీలకు ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం గతంలో ఇచ్చిన చెక్కులు చెల్లబోవు అని తిరిగి చెక్కుల తేదీలను మార్చి పంపవలసిందిగా అధికారుల నుండి సూచనలు ఉన్నట్లు తెలిసింది. అధిక వడ్డీ రేట్లకు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులను పూర్తిచేసిన తమ తిరిగి అప్పులే మిగిలే ప్రమాదం ఉందని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులు వివరణ కోసం ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు.

**- పనిభారమంతా పంచాయతీ కార్యదర్శులకే :** సర్పంచుల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్నప్పటికీ ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల పనిభారతం అంతా పంచాయతీ కార్యదర్శులపైనే పడింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం దోమల నివారణ మురికి కాలువల శుభ్రం బ్లీచింగ్ పౌడర్ వేయాలన్న పంచాయతీ కార్యదర్శులు తమ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారు. పై అధికారుల ఆదేశాల పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారేమోనని భయంతో అప్పులు చేసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించిన వారానికి ఒకసారి అయినా గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి

## జూలపల్లి లో పౌరహక్కుల దినోత్సవం

జూలపల్లి, (ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున తహసీల్దార్ బషీరుద్దీన్ పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో దళితులపై వివక్ష చూపిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖాజా ముజీబ్, పోలీస్ కానిస్టేబుల్ శాంతయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## దళితులపై వివక్ష చూపిస్తే కఠిన చర్యలు

### - స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్

ఎలిగేడు, (ప్రభాతవార్త :

గ్రామాల్లో చిన్న కులాలపై వివక్ష అంటరానితనం చూపిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని నర్సాపూర్ స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్



అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. గ్రామంలో ఎవరైనా వివక్ష చూపిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం. అంజయ్య సాంఘిక సంక్షేమ అధికారి పెద్దపల్లి, జూలపల్లి హెడ్ కానిస్టేబుల్ శ్రవణ్, కుమార్, రాజు, జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి లలితతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సర్వీస్ రూల్, ఇతర డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి

### -- ఎస్‌జిటి లకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి

కమలాపూర్, (ప్రభాత వార్త:

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఆగస్టు 30, 2024 న కమలాపూర్ మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి, శనిగరం, ఉప్పల్, భీంపల్లి, కమలాపూర్ గ్రామాల్లోని ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశాలను ఏర్పాటు చేసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై చర్చించారు. ఈ సమావేశాలకు హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ లు మాట్లాడుతూ.... కోర్టు పరిధిలోని సాంకేతిక సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్‌రూల్స్ ను వెంటనే రూపొందించి ఎంఈవో, జూనియర్ లెక్చరర్ పోస్టులను ప్రమోషన్ ల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి డిఈడితో పాటు బిఈడి అర్హత కలిగిన ఎస్‌జిటి ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలుగా ఉన్న ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణలు మాట్లాడుతూ... పిఆర్‌సి కమిటి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేయాలని, 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కనీస మూల వేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికి మినిమం టైం స్కేల్స్‌ను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లో టిపిటిఎఫ్ నాయకులు బత్తిని శ్రీరామాంజనేయులు, గొడిశాల రమేష్, ఉజ్జేతుల రాజు, బైరోజు వెంకటేశ్వర్లు, లకుం భాస్కర్, నిగ్గుల బిక్షపతి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**చందుర్తి, ప్రభాతవార్త:** పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాకాలం సీజన్ దృష్ట్యా వసతి గృహాల్లో స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని స్టోర్ రూం, టాయిలెట్స్, కిచెన్, గదులు, రిజిస్టర్లు పరిశీలించారు. మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని జిల్లా షెడ్యూల్ కులాల సహాయ అధికారి విజయలక్ష్మి, వార్డెన రవీంద్ర స్వామిని అడుగగా, 35 మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఉదయం ఏమి టిఫిన్ పెట్టారని తెలుసుకోగా, అటుకులు, సేమియా ఇచ్చామని చెప్పారు. సీజనల్ వ్యాధులు పొంచున్న నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అద్దె భవనంలో కొనసాగుతున్న హాస్టళ్లల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులచే మ్యాథ్స్ చేయించి, ఇంగ్లీష్ చదివించారు. చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో గణితం, ఇంగ్లీష్ పాఠశాలను



చదివించారు. పిల్లలు రాయడం, చదవడం, సమస్యల పరిష్కారంలోముందు ఉండేలా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తదితరులున్నారు. శుక్రవారం వేకువజామున జిల్లా కలెక్టర్ చందుర్తి మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

# గైర్హాజరైన వైద్యులపై చర్యలు తీసుకుంటాం



జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**ధర్మపురి,ప్రభాతవార్త :** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి రాకుండా గైర్హాజరైన వైద్యులపై చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ హెచ్చరించారు. ధర్మపురిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో హాజరు పట్టికను పరిశీలించి గైర్హాజరైన వైద్యుల వివరాలను సేకరించారు. వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మందుల స్టోర్ గదిలోకి వెళ్లి మందుల స్టాక్ నిల్వలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్, జిల్లా వైద్యాధికారి నమియుద్దీన్ తహశీల్దార్ కృష్ణచైతన్య, డిఎం అండ్ హెచ్‌వో శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంజెపి గురుకుల పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**విద్యార్థినిలతో కలిసి భోజనం**

**విద్యార్థినిల ఆరోగ్యం,చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**అదనపు కలెక్టర్ రాంబాబు**

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పెగడపల్లి ఎంజెపి గురుకుల పాఠశాలను జగిత్యాల అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించారు. విద్యార్థులు, సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూంలో ఉన్న సరుకులను పరిశీలించారు. వెనుకబడి ఉన్న పిల్లల చదువుల పట్ల ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. విద్యార్థినిలకు అనారోగ్య సమస్యలు రాకుండా పరిసరాల శుభ్రత పాటించాలని ఆరోగ్యకరమైన వంటకాలు అందించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో బిఎల్‌వోలు నిర్వహిస్తున్న ఇంటింటి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి సర్వే వివరాలు సేకరిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. 18 ఏళ్ల నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలని చనిపోయిన వారి వివరాలను సేకరించి జాబితా నుండి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ఓటరు జాబితాను పారదర్శకంగా పూర్తి చేయాలని నమోదు ప్రక్రియతో పాటు తప్పుల సవరణలను సరి చేయాలని అధికారులు బిఎల్వోలకు సూచించారు. తహశీల్దార్ జమీర్, ఆర్ఐలు అనూష, జీవన్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుష్మిత, ఉపాధ్యాయులు, బిఎల్వోలు హరిప్రియ, అనంతలక్ష్మి, ఉమారాణి, విజయ అధికారులు పాల్గొన్నారు.



